www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
09.04.2024
సంపుటి:2 సంచిక: 179

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

పాఠకులకు, ప్రకటనకర్తలకు,
**శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు**
- రజిని మాదారపు, మేనేజింగ్ డైరెక్టర్

ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం కార్యాలయానికి సెలవు కనుక గురువారం మళ్లీ కలుద్దాం.



# 13 నుంచి కేసీఆర్ బస్సు యాత్ర

- పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం
- చేవేళ్లలో భారీ బహిరంగ సభ
- రైతు సమస్యలే లక్ష్యంగా కేసీఆర్ పర్యటన
- అన్ని పార్లమెంటు నియోజకవర్గాలు కవర్ చేసేలా ప్లాన్
- అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలి రాజకీయ యాత్ర

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13 నుంచి ఆయన ప్రజల్లోకి రానున్నారు. ఆ రోజు చేవెళ్ల బహిరంగ సభలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. బహిరంగ సభల కంటే బస్సు యాత్రల వైపే గులాబీ బాస్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రతి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి బస్సు యాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ పాల్గొననున్నట్లు సమాచారం. చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచే బస్సు యాత్ర ప్రారంభించనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ నెల 13న కేసీఆర్ చేవెళ్లలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు.

### రైతులకు భరోసా

రాష్ట్రంలో ఎండిన పంటలను పరిశీలించాలని కేసీఆర్ ఇటీవల పొలంబాట పట్టారు. అందులో భాగంగా ఈ నెల 5న కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. పలు నియోజకవర్గాల్లో ఎండిన పంటలు పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. రైతులు ధైర్యంగా ఉండాలని.. బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పలువురు రైతులు ఆయనకు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గులాబీ బాస్ దృష్టికి తెచ్చారు. మంచినీళ్లకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కొందరు చెప్పారు. దీనిపై స్పందించిన కేసీఆర్.. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు జనగామసూర్యాపేట,

మిగతా 2లో

# పొంగులేటి హర్షకు నోటీసులు

- స్మగ్లింగ్ కేసులో తాఖీదులు ఇచ్చిన కస్టమ్స్ అధికారులు
- విచారణకు హాజరు కావాలని సూచన
- ఖరీదైన వాచ్ లు అక్రమంగా తెప్పించినట్టు ఆరోపణలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుమారుడికి చెన్నై కస్టమ్స్ విభాగ అధికారులు సమన్లు జారీ చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. గత ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా వ్యవహరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనతోపాటు పలువురు ఎమ్మెల్యేలను గెలిపించుకుని మంత్రి అయ్యారు. తాజాగా ఆయన కుమారుడు హర్షారెడ్డికి చెన్నై కస్టమ్స్ అధికారులు సమన్లు జారీ చేయడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. హర్షారెడ్డి డైరక్టర్‌గా ఉన్న హైదరాబాద్‌లోని కంపెనీని చెన్నై కస్టమ్స్ అధికారులు సమన్లు పంపించి.. విచారణకు హాజరు కావాల్సిందిగా సూచించినట్టు తెలుస్తోంది. ఈ సమన్లు జారీకి అత్యంత ఖరీదైన వస్తువులను తెప్పించడమే





మిగతా 2లో

# కవితకు నో బెయిల్



- కుమారుడి పరీక్ష కోసం బెయిల్ ఇవ్వలేం
- ఇప్పటికే ఏడు పరీక్షలు పూర్తయ్యాయి
- కవిత బయటకు వెళ్తే సాక్షులను ప్రభావితం చేయగలరు..
- ఆమె సామాన్య మహిళ ఏమీ కాదు..
- కోర్టులో ఈడీ వాదనలు
- ఏకీభవించిన రౌస్ అవెన్యూ న్యాయస్థానం

వివరాలు 3లో

# నాపై కుట్ర జరుగుతోంది

- కొంతమంది నన్ను కింద పడేయాలని చూస్తున్నారు
- బీజేపీ, బీఆర్ఎస్ రెండూ పార్టీలు కుమ్మక్కై కుట్ర
- కొడంగల్ లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీని తగ్గించేందుకు యత్నాలు
- నేను ఎక్కడున్నా నా గుండె చప్పుడు కొడంగల్
- నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..

వివరాలు 2లో

- లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై సిఎం రేవంత్ రెడ్డి చర్చ











## సీఎం కాన్వాయ్‌కు తప్పిన ముప్పు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. ముఖ్యమంత్రి కాన్వాయ్‌లోని ల్యాండ్ క్రూయిజర్ కారు టైర్ పంక్చర్ అయి పేలింది. కారు సడెన్‌గా ఆగింది. దీంతో పోలీసులు ఉలిక్కిపడ్డారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆయన కొడంగల్ వెళ్తున్న సమయంలో వికారాబాద్ జిల్లా మన్నెగూడ వద్ద కారు టైర్ పంక్చర్ అయింది. కాన్వాయ్‌లోని వారికి ఎవరికీ ఏమీ కాకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.







# నాపై కుట్ర జరుగుతోంది

- కొంతమంది నన్ను కింద పడేయాలని చూస్తున్నారు
- బీజేపీ, బీఆర్ఎస్ రెండూ పార్టీలు కుమ్మక్కై కుట్ర
- కొడంగల్ లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీని తగ్గించేందుకు యత్నాలు
- నేను ఎక్కడున్నా నా గుండె చప్పుడు కొడంగల్
- నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..
- లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై సిఎం రేవంత్ రెడ్డి చర్చ

**విశాల భారతి, కొడంగల్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై కుట్ర జరుగుతోందని, తనను కింద పడేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. సొంత నియోజకవర్గం కొడంగల్‌కు సోమవారం సీఎం రేవంత్ వచ్చారు. మండలాలవారిగా కాంగ్రెస్ నాయకులతో చర్చించిన సీఎం నియోజకవర్గ అభివృద్ధి, లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై చర్చించారు. కొడంగల్ నుంచి 60 ఏళ్ల క్రితం అచ్యుతా రెడ్డి మంత్రి అయ్యారు. తర్వాత నియోజకవర్గం నుంచి మంత్రి పదవి చేపట్టలేదు. కొడంగల్ నుంచి గెలిచిన తనకు సోనియా గాంధీ అవకాశం ఇచ్చారని గుర్తుచేశారు. 100 రోజుల్లో కొడంగల్‌కు మెడికల్, ఇంజనీరింగ్, వెటర్నరీ, నర్సింగ్, జూనియర్, డిగ్రీ కాలేజీ తీసుకొచ్చానని సీఎం రేవంత్ వివరించారు. అలాంటి తనపై కుట్ర జరుగుతోందని హాట్ కామెంట్స్ చేశారు.

### ప్రధానంగా నాపైనే కుట్ర..

వందల కోట్లతో తండాలకు రోడ్లు తెచ్చా. రూ. 4వేల కోట్లతో నారాయణ్ పేట్ కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తెచ్చాం. కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించి, రేవంత్ రెడ్డిని కిందపడేయాలని కొందరు కుట్ర చేస్తున్నారు. రేవంత్ రెడ్డిని ఎందుకు కింద పడేయాలి..? కరువు ప్రాంతానికి నారాయణ్ పేట్ కొడంగల్ ఎత్తి పోతల తెచ్చినందుకా..? కాలేజీలు తెచ్చినందుకా? సిమెంటు ఫ్యాక్టరీ తెచ్చి ఉపాధి కల్పిస్తున్నందుకా? బీజేపీలో జాతీయ ఉపాధ్యక్ష పదవి తెచ్చుకున్న అరుణ పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా తేలేదు. కొడంగల్‌ను అభివృద్ధి చేయనీయొద్దని అరుణ కుట్ర చేస్తోంది. కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర చేస్తున్నాయి అని' సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

### ఎందుకు ఓడించాలి..?

'లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలి..? ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా? లేదంటే రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా? ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా? పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్‌లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్రూం ఇచ్చిందా? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. ఎందుకు రేవంత్ రెడ్డిని పడగొట్టాలి? కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి? ఓట్ల కోసం మతాల మధ్య గొడవలు పెట్టాలని కొందరు ప్రయత్నిస్తున్నారు. పదేళ్లుగా ప్రధానిగా ఉన్న మోదీ ఈ ప్రాంతానికి ఏం చేశారు? మోదీకి మళ్లీ ఓటేస్తే చంద్రమండలానికి రాజవుతారా? అని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

### గుడుపుఠాని ఎందుకు..?

'రేవంత్ రెడ్డిని దెబ్బతీయడానికి వెనక గూడుపుఠాని చేస్తున్నారు. మనల్ని దెబ్బ తీయడానికి పన్నాగాలు పన్నుతున్నారు. ఇది రేవంత్ రెడ్డిని దెబ్బతీయడం కాదు. కొడంగల్ అభివృద్ధిని దెబ్బతీయడం. నేను ఎక్కడున్నా నా గుండె చప్పుడు కొడంగలే. కొడంగల్‌ను దేశంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా. నాతో కొట్లాడే హక్కు మీకుంది.. పట్టు పట్టి పని చేయించుకునే అధికారం మీకుంది. రాష్ట్రానికే నాయకత్వం వహించే అవకాశం సోనియా గాంధీ తనకు ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కొడంగల్ నుంచి 50 వేల మెజారిటీ అందించాలి. కొడంగల్ పై జరిగే కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలి అని' కొడంగల్ ప్రజలకు సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

## 13 నుంచి కేసీఆర్ బస్సు యాత్ర

**మొదటిపేజీ తరువాయి**

నల్గొండ జిల్లాల్లో కేసీఆర్ పర్యటించారు.

### ప్రభుత్వంపై విమర్శలు

తెలంగాణలో అన్నదాతలు మళ్లీ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుందని అనుకోలేదని.. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అంతా ఆలోచించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. పంటలు పరిశీలించిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'కాంగ్రెస్ 100 రోజుల పాలనలో 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న తెలంగాణకు స్వల్ప కాలంలోనే ఈ దుస్థితి ఎందుకు రావాలి.?. సాగునీళ్లు ఇస్తారని నమ్మి రైతులు పంటలు వేసుకున్నారని.. ముందే చెబితే వేసుకునే వాళ్లం కాదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఇంత కష్టకాలం వస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు.' అని కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

# పొంగులేటి హర్షకు నోటీసులు

**మొదటిపేజీ తరువాయి**

కారణంగా తెలుస్తోంది. హర్షారెడ్డి విదేశాల నుంచి అత్యంత ఖరీదైన వాచ్‌లను తెప్పించినట్టు కస్టమ్స్ అధికారులు చెబుతున్నారు.

### డెంగీ జ్వరమన్న హర్షా రెడ్డి

మంత్రి కుమారుడికి సమన్లు జారీ చేసిన చెన్నై కస్టమ్స్ అధికారులు విచారణకు ఈ నెల నాలుగో తేదీన హాజరుకావాలని సూచించారు. అయితే, హర్షారెడ్డి తాను డెంగీ జ్వరంతో బాధపడుతున్నట్టు అధికారులకు చెప్పడంతోపాటు రాలేనని స్పష్టం చేశారు. ఈ నెల 27 తరువాత హాజరయ్యేందుకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. దీనికి చైన్నై కస్టమ్స్ అధికారులు సానుకూలతను వ్యక్తం చేసినట్టు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రి ఇప్పటి వరకు మాట్లాడలేదు.

### హాంకాంగ్ నుంచి భారత్‌కు

కస్టమ్స్ అధికారులు వాచ్‌లు కొనుగోలు వ్యవహారంపైనా ఆరోపణలు చేస్తున్నారు. హర్షారెడ్డి హాంకాంగ్‌లో ఉంటున్న భారతీయుడు, లగ్జరీ వాచ్‌లు డీలర్ మహ్మద్ ఫహేరుద్దీన్ ముబీన్ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి ఐదో తేదీన అలోకం నవీన్ కుమార్ సింగపూర్ చెన్నై విమానంలో గడియారాలను తీసుకువచ్చాడు. అతడిపై స్మగ్లింగ్ కేసు నమోదు చేశారు. ఆ వాచీలు విలువ రూ.1.73 కోట్లుగా ఉంటుందని నిర్ధారించారు. వాటిని హర్షారెడ్డి కోసం తెచ్చినట్టు కస్టమ్స్ అధికారులు ఆరోపిస్తున్నారు. పోలీసులకు చిక్కిన నవీన్ కుమార్ విచారణలో భాగంగా ఈ వాచ్‌లను హర్షారెడ్డి కోసం తెచ్చినట్టు చెప్పినట్టు కస్టమ్స్ అదికారులు చెబుతున్నారు. తాను హర్షారెడ్డికి, ముబీన్‌కు మధ్యవర్తిగా మాత్రమే ఉన్నట్టు నవీన్ కుమార్ చెప్పడంతో.. కస్టమ్స్ అధికారులు మంత్రి కుమారుడికి నోటీసులు జారీ



చేశారు. క్రిప్టో కరెన్సీ ద్వారా హర్షారెడ్డి ఆ మొత్తాన్ని బదలాయించినట్టు విచారణలో తేలింది. చెన్నైలోని అలందూరు కోర్టు ఏప్రిల్ ఒకటో తేదీన ఇచ్చిన ఉత్తర్వులు మేరకు నవీన్ కుమార్‌ను అరెస్ట్ చేయడంతోపాటు హర్షారెడ్డిని విచారించేందుకు కస్టమ్స్ అధికారులు సిద్ధమయ్యారు. ఈ వ్యవహారం ఎటు తిరుగుతుందో అన్న ఆసక్తి నెలకొంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో రాజకీయంగా ఆరోపణలు, ప్రత్యారోపణలకు ఆస్కారమిచ్చేదిగా కనిపిస్తోంది. ఈ వ్యవహారంపై హర్షారెడ్డి మాట్లాడుతూ కస్టమ్స్ అధికారుల ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని కొట్టి పారేశారు.

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### సీఎం రేవంత్ రెడ్డి

**విశాల భారతి:**

రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రేపటి నుంచి శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, రైతుల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.






# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు అరెస్ట్




**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రజాభవన్ వద్ద జరిగిన కారు ప్రమాదం కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రజాభవన్ వద్ద జరిగిన ప్రమాదం తర్వాత షకీల్ కుమారుడు రహేల్ దుబాయ్ పారిపోయాడు. దీంతో ఆయనపై లుక్అవుట్ నోటీసులు జారీ చేశారు. ఇన్ని రోజుల తర్వాత దుబాయ్ నుంచి వచ్చిన రహేల్‌ను పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. గతేడాది డిసెంబర్ 23 అర్ధరాత్రిలో ప్రజాభవన్ వద్ద ప్రమాదం జరిగింది. బీఎండబ్ల్యూ కారుతో వచ్చిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడు రహేల్ బారికేడ్లను తొక్కుకుంటూ వెళ్లిపోయాడు. కేసు నుంచి తప్పించుకోవడానికి తన స్థానంలో వేరే డ్రైవర్‌ను కూర్చోబెట్టాడు. కేసు రిజిస్టర్ చేసిన తర్వాత విచారిస్తే అసలు విషయం వెలుగులోకి వచ్చింది. స్థానికులను విచారించిన పోలీసులు సిసిటీవీ ఫుటేజ్ పరిశీలించారు. అనంతరం డ్రైవింగ్ చేసింది రహేల్ అని నిర్ధారించారు. అప్పటికే డ్రైవింగ్ సీటులో ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసి పరీక్షలు చేశారు. కారు బీభత్సం సృష్టించిన తర్వాత అందులో ఓ వ్యక్తి పరారైనట్టు గుర్తించారు. ఈ ఎపిసోడ్‌లో పోలీసులతో ఎమ్మెల్యే అనుచరులు కుమ్మక్కై.. రహేల్‌ను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపణలు వచ్చాయి. ఆ దిశగా పోలీసులు కేసు విచారిస్తే... సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతను దుబాయ్ పారిపోయినట్టు గుర్తించారు. దీంతో పోలీసులు ఆయనపై లుక్అవుట్ నోటీసులు ఇష్యూ చేశారు. దీనిపై రహేల్ తరఫున న్యాయవాదులు కోర్టును సైతం ఆశ్రయించినా వారికి ఊరట లభించలేదు. ప్రమాదం జరిగిన తర్వాత రహేల్‌ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అయితే అక్కడకు షకీల్ అనుచరులు వచ్చి అతన్ని తీసుకెళ్లిపోయారు. ఈ కేసు దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించాలని పోలీసులపై కూడా చర్యలు తీసుకుంది ప్రభుత్వం. పంజాగుట్ట సీఐనీ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

## ప్రజలందరికీ ఉగాది పండుగా శుభాకాంక్షలు

**మంత్రి కోమటిరెడ్డి**



తెలంగాణ రాష్ట్ర మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలందరికీ రోడ్లు,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు శ్రీ క్రోధి నామ సంవత్సరం తెలంగాణ,ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలు కలగజేయాలని,రైతులకు మేలు జరగాలని అన్నదిఈ ఏడాది వర్షా లు సమృద్ధిగా పడి..రైతులంతా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతునికి ప్రార్థిస్తున్నట్లు ఆయన ఒక తెలిపారు..

## క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా జీవించాలి

**మాజీ సీఎం కేసీఆర్**



రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపి, క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేలా దీవించాలని ప్రకృతిమాతను కేసీఆర్ ప్రార్థించారు. ఉగాది నుంచి కాలచక్రం తిరిగి మొదలవుతుంది. చెట్లు చిగురిస్తూ ప్రకృతిలో నూతనోత్తేజం నెలకొంటుంది. వ్యవసాయ పనులను రైతన్నలు ఉగాది నుంచే ప్రారంభిస్తారు. అందుకే ఉగాదిని వ్యవసాయ నామ సంవత్సరంగా పిలుచుకుంటాం అని కేసీఆర్ పేర్కొన్నారు.

# మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే



- కాంగ్రెస్ సర్కారు ఎన్ని రోజులుంటుందో చెప్పలేం
- ఆ పార్టీ ఐదేండ్లకు మించి పవర్లో ఉన్న రాష్ట్రాలు తక్కువే..
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచింది
- పంటలు ఎండిపోయిన రైతులను సర్కారు ఆదుకోవాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజులు ఉంటుందో తెలియదన్నారు. సోమవారం సిద్దిపేటలో జరిగిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఐదు సంవత్సరాలకు మించి అధికారంలో ఉన్న రాష్ట్రాలు చాలా తక్కువ అని గుర్తు చేశారు. కొన్ని రాష్ట్రాల్లో సెల్ఫ్ గోల్స్‌తో ఐదు సంవత్సరాల కంటే ముందే అధికారం కోల్పోయిందని చెప్పారు. తెలంగాణ మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమేనని స్పష్టం చేశారు. హరీశ్ రావు వ్యాఖ్యలు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారాయి. ఓ వైపు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలు, కొంత మంది మంత్రులు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డిని నమ్మడం లేదని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. అందుకు ప్రధాని మోదీని కలిసినప్పుడు సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉండటమే ఇందుకు నిదర్శనమని ఉదహరిస్తున్నారు. అనిశ్చితికి మారు పేరైనా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉంటుందో.. ప్రభుత్వం ఎప్పుడు పడిపోతుందో తెలియక దినదిన గడం నూరేళ్ల ఆయుష్షు లాగా పాలన సాగిస్తున్నది. ఇలాంటి తరుణంలో హరీశ్ రావు వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధుకు కేటాయించిన రూ.7 వేల కోట్లు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డైవర్ట్ చేశారు. ఆ డబ్బు ఏమైంది? ఎక్కడికి వెళ్లిందో సమాధానం చెప్పాలని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. గతంలో రేవంత్ రెడ్డి ఎకరాకు 20 వేలు ఇవ్వాలని అడిగారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రుణాలపై బ్యాంకులు రైతులకు నోటీసులు ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చింది. కేంద్రంలోనూ అలాగే అధికారంలోకి రావాలని కలలు కంటున్నదని తెలిపారు. అబద్ధాలతో ఎక్కువ రోజులు పాలన సాగించలేరని స్పష్టం చేశారు.

# కవితకు నో బెయిల్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యంతర బెయిల్ తిరస్కరిస్తూ సోమవారం ఉదయం రౌస్ అవెన్యూ కోర్టు కాంప్లెక్స్‌లోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఈ మేరకు జడ్జి కావేరి భవేజా 21 పేజీల తీర్పు వెల్లడించారు. రెగ్యులర్ బెయిల్ పిటిషన్ విచారణ ఆలస్యం అవుతుండడంతో.. తన చిన్న కుమారుడి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ అయినా ఇవ్వాలంటూ కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని, ఈ సమయంలో పిల్లవాడికి తల్లి అవసరం ఉందని కవిత తరపున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పరీక్షల నేపథ్యంలో బెయిల్ ఇవ్వానలి కోరారు. అయితే ఇప్పటికే ఆమె కుమారుడికి ఏడు పరీక్షలు పూర్తి అయ్యాయని, ఇప్పుడు బెయిల్ అవసరం లేదని కోర్టుకు ఈడీ తెలిపింది. పైగా కవిత రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తి అని, అలాంటి వ్యక్తి బయటకు వస్తే ఈ కేసు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉందని కోర్టులో వాదనలు వినిపించింది. ఈ క్రమంలో 4వ తేదీన వాదనలు ముగియగా.. తీర్పు రిజర్వ్ చేసి తీర్పు నేటికి వాయిదా వేశారు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరీ భవేజా. ఈడీ వాదనలతో ఏకీభవిస్తూ సోమవారం ఉదయం కోర్టు మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇప్పటికే ఆమె కుమారుడికి ఏడు పరీక్షలు పూర్తి అయ్యాయని, ఇప్పుడు బెయిల్ అవసరం లేదని ఈడీ కోర్టుకు తెలిపింది. పైగా కవిత రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తి అని, అలాంటి వ్యక్తి బయటకు వస్తే ఈ కేసు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉందని కోర్టులో వాదనలు వినిపించింది. ఈడీ వాదనలతో ఏకీభవిస్తూ ఇవాళ ఉదయం కోర్టు మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. 'కవితకు ఈడి నోటీసులు ఇచ్చిన తర్వాత తన ఫోన్లో డాటాను ధ్వంసం చేశారు. ఫోరెన్సిక్ నివేదికలో ఈ విషయం నిర్ధారణ జరిగింది. బెయిల్ ఇస్తే ఆమె సాక్షులను ప్రభావితం చేయగలరు. బెయిల్ ఇవ్వడానికి ట్రిపుల్ టెస్ట్ పాస్ కాలేదు. కవిత కుమారుడి వయసు 16 సంవత్సరాలు. ఇప్పటికే సగం పరీక్షలు పూర్తయ్యాయి. తండ్రి , పిన్ని తగినంత మానసిక ధైర్యం కుమారుడికి కల్పిస్తారు. పరీక్షల భయం మధ్యంతర బెయిల్‌కు తగిన కారణం కాదు. తల్లిదండ్రులు భౌతికంగా అందుబాటులో లేకున్నా, 19 ఏళ్ల కుమారుడు స్పెయిన్‌లో చదువుకుంటున్నాడు. చిన్న కుమారుడు తండ్రి , పిన్ని సమక్షంలో చదువుకోవడానికి, పరీక్షలు రాయడానికి ఇబ్బంది ఏమీ ఉండదు. మహిళ అనే కారణంతో బెయిల్ ఇవ్వాలన్న అంశంపై కోర్టులు అన్ని అంశాలు పరిగణలోకి తీసుకొని జాగ్రత్తగా వ్యవహరించాలి. నేరాలలో బలి కావడానికి కవిత నిస్సహాయు రాయులైన మహిళ కాదు. కవిత సమాజంలో ఉన్నత స్థానంలోని విద్యావంతురాలు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను ధ్వంసం చేయడంలో కవిత క్రియాశీల పాత్ర పోషించారని దానికి ప్రాథమిక ఆధారాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహిళ అయినంత మాత్రాన పీఎంఎల్‌ఏ సెక్షన్ 45 (1) కింద బెయిల్ ఇవ్వలేం. అందుకే కవిత బెయిల్ పిటిషన్ తిరస్కరిస్తున్నా.' అంటూ కోర్టు తీర్పు వెలువరించింది. ఇదిలా ఉండగా.. లిక్కర్ పాలసీ కేసులో అరెస్టైన కవిత మార్చి 26వ తేదీ నుంచి కవిత తీహార్ జైల్లో ఉన్నారు. కవితకు కోర్టు విధించిన 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ మంగళవారంతో ముగియనుంది. ఇవాళ కవితకు మధ్యంతర బెయిల్ నిరాకరించడంతో.. రేపు (మంగళవారం) మళ్లీ కోర్టు ముందు హాజరుపరుస్తారు. మరోవైపు.. కవిత సాధారణ బెయిల్ పిటిషన్‌పై మాత్రం ఈ నెల 20న ఇరుపక్షాల వాదనలు వింటామని కోర్టు ఇదివరకే స్పష్టం చేసింది. అయినప్పటికీ ఆ పిటిషన్‌ను త్వరగతిన విచారణ చేప్టాలంటూ ఆమె కోర్టును ఆశ్రయిస్తూ మరో పిటిషన్ వేయనున్నట్లు తెలుస్తోంది.

# కేసీఆర్‌ను భయపెట్టే మొగోడు పుట్టలేదు

- రాజకీయాలు తప్ప కాంగ్రెస్ పనులేమీ చేయడం లేదు
- చేనేత కార్మికుల ఆత్మహత్యకు కాంగ్రెస్ పార్టీయే కారణం
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



'తెలంగాణలో ఎక్కడ చూసినా కరువు తాండవిస్తున్నది. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వమని డిమాండ్ చేస్తే కాంగ్రెస్ నుంచి స్పందన లేదు' అంటూ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. సోమవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ లో మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 2014 కి ముందు ఉన్న దుర్భర పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి లాంటి దగుల్బాజి గాడు కేసీఆర్ లాగు ఇడిపిస్తా, బజారుకీడిస్తా అని అంటున్నాడు. ఇంకో మంత్రి ఏమో బీఆర్ఎస్‌ను వంద అడుగుల లోతులో బొంద పెడతా అంటున్నాడు. కేసీఆర్‌ను భయపెట్టే మొగోడు ఇంకా పుట్టలేదన్నారు. పరిపాలన చేతకాని రండలు కాంగ్రెస్ నేతలు..ప్రజలను దోచుకుంటున్న కాంగ్రెస్ వాళ్లను బొంద పెడతామన్నారు. అధికారం కోసం అడ్డదారులు తొక్కే పార్టీ కాంగ్రెస్..కాంగ్రెస్ వాళ్లకు చెప్పు దెబ్బలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ కు పొరపాటున ఓటేశామని ప్రజలు బాధ పడుతున్నారని చెప్పారు. ప్రజలకు ముఖం చూపలేక మంత్రి కోమటిరెడ్డి 15రోజులుగా తప్పించుకు తిరుగుతున్నాడని ఆరోపించారు. జిల్లాలో మంత్రులు రైస్ మిల్లర్ల వద్ద అక్రమ వసూళ్లు చేస్తున్నారని మండిపడ్డారు. కేసులు చేరికలు, రాజకీయాలు తప్పా కాంగ్రెస్‌కు ఒక్క మంచి మాట రావడం లేదని ఎద్దేవా చేశారు. చేనేతల ఆత్మహత్యలకు కారణం కాంగ్రెస్ పార్టీనేని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఉద్యమిస్తామన్నారు.



# ప్రెస్ క్లబ్‌కు శాశ్వత భవనాన్ని నిర్మిస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ

**విశాల భారతి ,హైదరాబాద్ :**

ప్రెస్ క్లబ్ హైదరాబాద్ కు అన్ని హంగులతో అద్భుత భవనాన్ని నిర్మించి ఇస్తామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ సోమవారం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డిమాట్లాడుతూ నూతన భవన నిర్మాణం కోసం గత ప్రభుత్వానికి జర్నలిస్టులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని తాము ఈ ఏడాది చివరి నాటికే కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. రూ.20 కోట్లు ఖర్చు అయినా సరే పాత్రికేయుల కోసం అన్ని హంగులతో కూడిన భవనాన్ని నిర్మించి ఇస్తామని ఆయన వెల్లడించారు. ప్రజల పక్షాన పని చేసే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ప్రస్తుతం ప్రెస్ క్లబ్ లో మహిళల సౌకర్యం కోసం నిర్మిస్తున్న భవనానికి తన స్వచ్ఛంద సంస్థ అయిన ప్రతీక్ ఫౌండేషన్ నుంచి 5 లక్షల నగదు సహాయం అందిస్తాననీ మంత్రివెల్లడించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల నాయుడు, ప్రధాన కార్యదర్శి రవికాంత్ రెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులతో కలిసి క్లబ్ ను పరిశీలించారు. గత దశాబ్ద కాలంగా ప్రెస్ క్లబ్ లో పెండింగ్ లో ఉన్న ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణం గురించి జర్నలిస్ట్ లు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి.. క్లబ్ కార్యవర్గం తో చర్చించి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ముఖ్యమంత్రి తో సమావేశం నిర్వహించి జీ +4 గా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కావాల్సిన బడ్జెట్ ను మంజూరు చేసి అద్భుతమైన ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేశామని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అద్భుతమైన ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మిస్తామని చెప్పారు.మంత్రి గారి స్పందన పట్ల జర్నలిస్ట్ లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి దానం నాగేందర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్ ప్రత్యేక అతిధులుగా హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల నాయుడు, రవి కాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రావు, సి వనజ, జాయింట్ సెక్రెటరీ చిలుకూరి హరి ప్రసాద్, కోశాధికారి రాజేష్,ఈసీ మెంబర్లు శ్రీనివాస్,వసంత్ కుమార్,బి.గోపరాజు, సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్, యూసుఫ్ బాబు, ఆజం ఖాన్ తదితరులు హాజరయ్యారు. ముస్లిం మతగురువు సయ్యద్ షా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# ఇలా ఎంత మందిని అరెస్ట్ చేస్తారు ?

- సీఎం స్టాలిన్‌పై వ్యాఖ్యల కేసులో సుప్రీంకోర్టు
- యూట్యూబర్ కేసులో మండిపాటు
- దురైమురుగన్ సత్తాయికి బెయిల్

**విశాలభారతి,వెబ్ డెస్క్:**



"ఎన్నికల వేళ యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో ఆరోపణలు చేసే ప్రతి ఒక్కరినీ మనం కటకటాల వెనక్కి నెట్టడం ప్రారంభిస్తే, ఎంతమందికి జైలు శిక్ష పడుతుందో ఆలోచించండి?" అని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2021లో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే అభియోగాలను ఎదుర్కొంటున్న యూట్యూబర్ దురైమురుగన్ సత్తాయికి బెయిల్‌ను పునరుద్ధరిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో అతడికి భారీ ఊరట లభించినట్లయింది. దురైమురుగన్ బెయిల్‌ను రద్దు చేస్తూ దిగువ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. నిందితుడు దురైమురుగన్ నిరసన వ్యక్తం చేయడం, అభిప్రాయాలు వ్యక్తం చేయడం అనేది స్వేచ్ఛను దుర్వినియోగం చేయడం కిందకు రాదని న్యాయస్థానం పేర్కొంది. బెయిల్‌పై ఉండే సమయంలో అసభ్య వ్యాఖ్యలు చేయకూడదని అతడికి షరతులు విధించాలని తమిళనాడు ప్రభుత్వం చేసిన అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

# ఆ ఏడువేల కోట్లు ఏం చేశారు?

- బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు కోసం
- కేటాయించిన సొమ్ము ఎక్కడ?
- ప్రభుత్వ విధానాలతో రైతుల ఇబ్బందులు
- ఎకరాకు 20 వేలు కావాలన్న రేవంత్ ఇప్పుడేం చెప్తారు?
- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**




కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధుకు కేటాయించిన రూ.7 వేల కోట్లు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డైవర్ట్ చేశారు. ఆ డబ్బు ఏమైంది? ఎక్కడికి వెళ్లిందో సమాధానం చెప్పాలని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. గతంలో రేవంత్ రెడ్డి ఎకరాకు 20 వేలు ఇవ్వాలని అడిగారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రుణాలపై బ్యాంకులు రైతులకు నోటీసులు ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చింది. కేంద్రంలోనూ అలాగే అధికారంలోకి రావాలని కలలు కంటున్నదని తెలిపారు. అబద్ధాలతో ఎక్కువ రోజులు పాలన సాగించలేరని స్పష్టం చేశారు.

# క్రోధి నామ సంవత్సరంలో అంతా మంచి జరగాలి



- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- శీనన్న చేతుల మీదుగా ధూప దీప నివేదన అర్చక సంఘ పంచాంగం ఆవిష్కరణ
- అర్చకుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ

**ఖమ్మం,విశాలభారతి:**

తెలుగువారి కొత్త ఏడాది అయిన శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అంతా మంచి జరగాలని, రాష్ట్రంతో పాటు దేశం మంచి దిశగా పయనించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మంలోని ఎస్సార్ కన్వెన్షన్ లో జిల్లా ధూప, దీప నివేదన అర్చక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ క్రోధి నామ సంవత్సర నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. శ్రీ క్రోధి ఏడాది రౌద్రావతారంలో ఉంటుందని పండితులు చెబుతున్నారని.. చల్లగా సాగాలని, అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నానని అన్నారు



# త్రాగునీటిని పొదుపుగా వాడాలి

- మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఫ్లో మీటర్ పరిశీలన
- వార్డుల్లో సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టండి
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** వేసవి దృష్ట్యా పట్టణ ప్రజలకు శుద్ధి త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సూర్యాపేట పట్టణానికి 24 ఎం.ఎల్.టి త్రాగు నీరు అందిస్తున్నామని అలాగే మున్సిపాలిటీలో విలీనమైన జి.పి.లతో పాటు అన్ని వార్డులలో ఎక్కడకూడా నీటి ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. సోమవారం శాంతినగర్ లోని మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అలాగే ఫ్లో మీటర్ ను పరిశీలించారు. పట్టణానికి ఇమాంపేట, చందుపట్ల నుండి వస్తున్న నీటి లభ్యత తదితర విషయాలను మున్సిపల్ సిబ్బందితో చర్చించారు. వేసవి దృష్ట్యా ఈ మూడు నెలలు నీటిని పొదుపుగా వాడుకొనేల అవగాహన కల్పించాలని అలాగే అన్ని నీటి ట్యాంక్ క్లోరినేషన్ చేయాలని అలాగే నీటిని టేస్ట్ చేసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఈ. ఈ కృష్ణప్రసాద్, ఎం.బి. ఈ. ఈ అరుణాకర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చిల్లంచర్లలో చలివేంద్రం ఏర్పాటు

**మరిపెడ, విశాలభారతి:** డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో వేసవికాలం దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చడానికి, చలివేంద్రం (జల దానం) ను దాతలు శ్రీ గాదె అశోక్ రెడ్డి గారు ఏర్పాటు చేశారు. మరియు అలాగే ప్రతి సంవత్సరం అనాధ వృద్ధుల ఆర్థిక అవసరాల దృష్ట్యా పదివేల రూపాయలు జన వికాస సంస్థకు విరాళం ఇస్తారు. ఈ కార్యక్రమంలో జనవికాస సిబ్బంది స్వర్ణలత, స్వరూపలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాల పనులు వేగంగా పూర్తి చేయాలి

- త్రాగు నీరు ఇబ్బందులు లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాలి.
- జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్ పోర్స్ కమిటీ ఏర్పాటు



**మహబూబాబాద్, విశాలభారతి:** కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రెవెన్యూ, లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్ సంబంధిత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, జిల్లాలో త్రాగు నీరు సరఫరా గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించబడిన (440) ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలనే ఉద్దేశంతో పాఠశాల ల్లో వసతుల కల్పన కోసం త్రాగు నీరు, విద్యుత్, మైనర్ రిపేర్స్, బాలికల టాయిలెట్స్, తదితర సుందరీకరణ పనులు నిర్దేశించిన సమయం లోపు పూర్తి చేయాలని ఇప్పటికే రూపొందించిన ప్రతిపాదనల ప్రకారం సంబంధిత కమిటీ సభ్యులతో కలిసి పనులు పూర్తి కావాలని ఆదేశించారు.జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, గ్రామ పంచాయితీ పరిధిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం అధికారులు తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు త్రాగు నీరు అందించేందుకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు పకడ్బందీ వ్యూహం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వేసవి కాలంలో జిల్లాలోని ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు, అవసరమైన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్, అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్, ఎండ వేడిమికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డి ఎం హెచ్వో కళావతి భాయి, డిపిఓ హరిప్రసాద్, జెడ్పిసిఓ రమాదేవి, వెటర్నరీ డాక్టర్, డి ఏ ఓ అభిమన్యుడు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# చిన్న వెంకటరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు

**నేరేడుచర్ల, విశాలభారతి:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్న వెంకట రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు మరియు పెంచికలదిన్నె గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు యల్లబోయిన మధు. ఈ సందర్భంగా భార్గవ సైదులు మాట్లాడుతూ.. జనహృదయనేత నిరుపేదల పెన్నిదైన మండల పార్టీ అధ్యక్షులు చిన్న వెంకటరెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషగా ఉందని , నిరుపేదలను ఆదుకోవాలని ఆదుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గజ్జల కోటేశ్వర రావు , మండల నాయకులు మచ్చ శీను , సోమప్ప దేవాలయ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణరెడ్డి , మండల నాయకులు చింతమల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో చెప్పిన హామీలకు దిక్కులేదు

- ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



**చౌటుప్పల్, విశాలభారతి**: భువనగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు నియోజకవర్గంచౌటుప్పల్ మండలంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశంఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ,మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ 100 రోజుల కాంగ్రెస్ పాలనలో 2014 కి ముందు ఉన్న దుర్భర పరిస్థితులు వచ్చాయి. తెలంగాణలో ఎక్కడ చూసినా కరువు తాండవిస్తోంది. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వమని డిమాండ్ చేస్తే కాంగ్రెస్ నుంచి స్పందన లేదు. రేవంత్ రెడ్డి లాంటి దగుల్బాజి గాడు కేసీఆర్ గారి లాగు ఇడిపిస్తా, బజారుకిడిస్తా అంటున్నాడు. ఇంకో మంత్రి ఏమో BRS ని వంద లోతులో అడుగులో బొంద పెడతా అంటున్నాడు. పరిపాలన చేతకాని రండలు కాంగ్రెస్ నేతలని ఆయన విమర్శించారు. ప్రజలను దోచుకుంటున్న కాంగ్రెస్ వాళ్ళను బొంద పెడతాం. అధికారం కోసం అడ్డదారులు తొక్కే పార్టీ కాంగ్రెస్పార్టీ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ వాళ్లకు చెప్పు దెబ్బలు తప్పవు. కాంగ్రెస్ కు పొరపాటున ఓటేశామ్ అని ప్రజలు భాద పడుతున్నారని ఆయన చెప్పారు. అందరిని నట్టేట్ట ముంచిన దొంగలు కాంగ్రెస్ వాళ్లు. ఉన్న నీళ్లను వాడుకోలేని దద్దమ్మలు కాంగ్రెస్ వాళ్లు. కేసీఆర్ గారి ప్రశ్నలకు ఒక్క సమాధానం లేదు. కోమటిరెడ్డి 20 రోజులుగా గయబ్ అయిండు తప్పించుకు తిరుగుతున్నాడని ఆయన అన్నారు. జిల్లాలో మంత్రులు రైస్ మిల్లర్ల వద్ద అక్రమ వసూళ్లు చేస్తున్నారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్,రవీంద్ర నాయక్,యాదాద్రి భువనగిరి BRS జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రవి కుమార్,శ్రీమతి పాల్వాయి స్రవంతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనారిటీ సెల్ నియోజకవర్గ ఇంఛార్జీగా మహమ్మద్ షాబుద్దీన్

**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబొద్దీన్ ను రాబోయే లోక్ సభ ఎన్నికల నిమిత్తం మైనార్టీల హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఏఐసీసీ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ ఫర్హాన్ ఆజ్మీ తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా మైనార్టీలు పనిచేయాలని వైస్ చైర్మన్ ఫర్హాన్ ఆజ్మీ సూచించినట్టు షాబొద్దీన్ చెప్పారు. తన నియమకనికి సహకరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజోద్దీన్ కు ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు షాబొద్దీన్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి మైనార్టీ బిడ్డ కృషి చేయాలని కోరారు



# మున్సిపాలిటీలలో చలివేంద్రాలు పెట్టండి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి, విశాల భారతి:** ఎండలు తీవ్రంగా ఉన్నందున జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో నీ ప్రధాన కూడళ్లు, జనాలు ఎక్కువగా కలిసే ప్రాంతాల్లో చలివెంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో తాగు నీటి సరఫరా, వేసవిలో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కొత్తకోట, అమరచింత, పెబ్బరు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

- సైబర్ నేరగాళ్ల విషయంలో జాగ్రత్త అవసరం



**నల్లగొండ, విశాలభారతి**: విద్యార్థినులు, మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్,వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళ రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు పటిష్టమైన నిఘా షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలకు, యువతులకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటుందని అన్నారు.విద్యార్థినులు, మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల లో ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సామాజిక మాధ్యమాలలో మెసేజ్ లు పెట్టీ ఇబ్బందులకు గురి చేస్తుంటారని అలాంటి మెసేజ్ లకు స్పందించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.



# పార్థివ దేహానికి నివాళులు

- మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్

**వనపర్తి విశాల భారతి::** పట్టణంలో 21 వ వార్డు హరిజనవాడకు చెందిన బంకలి బాలస్వామి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. కాంగ్రెస్ నాయకులు మృతిని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి పార్థవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక కౌన్సిలర్ బాపనపల్లి వెంకటేశ్వర్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ , వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ , కౌన్సిలర్స్ లక్ష్మి రవి యాదవ్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ , ఇంద్ర నాగన్న ఆగుపోగు శ్రీనివాసులు, నందిమల్ల బాలస్వామి కందికోట శ్రీను సురేష్ అందరు కలిసి మరణించిన బంకలి బాలస్వామి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి మనోధైర్యానికి ఆర్థిక సాయం అందించారు.



# ఇంట్లో గర్భస్థ లింగనిర్ధారణ

- నలుగురు నిందితుల అరెస్ట్
- లింగ నిర్ధారణ పరీక్ష నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.
- డి ఎం హెచ్ ఓ కళావతి బాయ్

**కురవి, విశాలభారతి:** మండలం లోని తట్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల తండాలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాను గుట్టురట్టు చేశారు. వైద్యశాఖ అధికారులు, కురవి పోలీసులు భూక్యా శివ అనే వ్యక్తి ఇంటి వద్ద స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తుండగా చాకచక్యంగా వ్యవహరించి ఆరుగురు ముఠా లోని నలుగురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోగా ఇద్దరు ఆర్.ఎం.పీ లు పరారి లో ఉన్నారు. లింగ నిర్ధారణ చేసే స్కాన్ మిషన్, 4 సెల్ ఫోన్ తో పాటు ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా ఒక్కో స్కానింగ్ కి 6 నుంచి 8 వేల రూపాయలు వసూలు చేస్తున్నట్టు సమాచారం. గతంలో వీరి మీద ఖమ్మం సూర్యాపేటలో ఇదే తరహా కేసులు నమోదు అయినట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఈ దందా ఎప్పటి నుంచి నడుస్తుంది? ఇప్పటివరకు ఎంత మందికి లింగ నిర్ధారణ చేశారు? అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. చాకచక్యంగా వ్యవహరించి ఈ దాడిలో పాల్గొన్న డీ.ఎం.హెచ్.వో కళావతి బాయి, స్థానిక పిహెచ్సి వైద్యురాలు స్రవంతి, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై గోపి, సిబ్బందిలను జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ అభినందించారు.



# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఏసిఎల్, ఏఎల్ఓ లకు ఐ ఎఫ్ టి యు వినతి. మి మి నీ

**మహబూబాబాద్, విశాలభారతి:** హమాలి కార్మికులకు ఉపాధితో కూడిన సమగ్ర చట్టం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐ.ఎఫ్.టి.యు అనుబంధం) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సోమవారం మహబూబాబాద్ కలెక్టరేట్ లో ఏసీఎల్, ఏఎల్ఓ లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా హమాలి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి మాట్లాడుతూ నిత్యం బరువులు మోసే హమాలీలకు ఎలాంటి పని భద్రత, సంక్షేమ బోర్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దుర్భరమైన జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా పాలకుల దృష్టికి సమస్యలు తీసుకెళ్తున్నప్పటికిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఒకరోజు హమాలీలు సమ్మె చేస్తే ప్రజాజీవనం స్తంభించిపోతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హమాలీ మిల్ వర్కర్స్ కు ఉపాదితో కూడిన సమగ్ర చట్టం, సంక్షేమ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, బోనస్, ప్రమాదబీమా కల్పించాలని, 50 సంవత్సరాల వయసు పైబడిన హమాలీలకు నెలకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ఇండ్లు లేని హమాలీలకు పక్కా గృహాలు మంజూరు చేయాలని, హమాలి కార్మికులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ నాయకులు బచ్చలకూర సురేష్, పూసం రాజ్ కుమార్, లింగన్న, వెంకన్న మార్గాన్ని ఉపేందర్, వెంకన్న, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తిచేయాలి

- స్థానిక ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్

**సిరికొండ, విశాల భారతి:** సిరికొండ మండల విద్యా వనరుల కేంద్రంలో నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ( A A M C) ల కన్వీనర్, చైర్మన్ ల కు ఒకరోజు కార్యశాలను స్థానిక సిరికొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీడీఓ, పంచాయితీరాజ్ ఏ.ఇ, గాడ్కోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండలం లోని అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కు ఎంపిక ఐన వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కమిటీ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ కుమార్ మాట్లాడుతూ.. ఈ పథకం కింద పాఠశాలలో చేపట్టాల్సిన పనులు సక్రమంగా మంచినీటి సరఫరా,తరగతి గదుల్లో కరెంట్ సరఫరా, వాష్ రూమ్స్ మరమ్మతులు లేదా అవసరమైన సందర్భంలో బాలికల కు నూతన మూత్రశాలల నిర్మాణం,పాఠశాల లో చిన్న చితక మరమ్మతులు చేయించడం ఇలా పలు అంశాలపై అవగాహన కల్పిస్తు,అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద మంజూరు చేయబడిన నిధులను ఏ విధమైన పనులకు వినియోగించాలో వివిధ అంశాల వారిగా నిధుల వినియోగము చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మిప్రసాద్, పంచాయితీరాజ్ ఏఈ హైమద్ హుస్సేన్, పాఠశాలల హెడమాస్టర్స్ , చైర్మన్లు, పాల్గొన్నారు.

# క్రోధి మరింత జనరంజకంగా సాగాలి

- జిల్లా ప్రజలకు తెలుగుసంవత్సరాది శుభాకాంక్షలు
- ఇమ్మడి సోమ నరసయ్య జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు



**సూర్యాపేట, విశాలభారతి:** క్రోధి నామ సంవత్సరం మరింత జనరంజకంగా సాగాలని జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ని సమపాళ్లలో పెట్టిస్తున్న పరుగులకు క్రోధి తోడు అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కోటి ఆశలతోడ శత కోటి పైబడి జనులు క్రోధి కు స్వాగతం పలుకుతున్న శుభవేళ కోయిల గొంతులు కుహు కుహు మంటూ స్వాగతం పాడుచుండగ.. షడ్రుచుల ప్రసాదం నైవేద్యం సమర్పిస్తున్న తొలి ఘడియల్లో ఉగాది పర్వదినోత్సవాన్ని జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు



# కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి

**ధర్పల్లి, విశాల భారతి:** లోక్ సభ ఎన్నికల సన్నాహక సభ ధర్పల్లి మండల కేంద్రంలో న్యూ గురడి రెడ్డి సంఘం ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు లోక్ సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు టపాకాయలు పేల్చి పూల దండలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం లోక్ సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.... పసుపు బోర్డు తెస్తానని చెప్పిన ఎంపీ అరవింద్ జిల్లాలో ఇప్పటివరకు పసుపు బోర్డు ఎక్కడ ఏర్పాటు చేశారని నిజామాబాద్ ప్రజలకు తెలిపాలని, గత ఐదేళ్లుగా కాలయాపన చేస్తూ ప్రజల్ని నమ్మబలికారని ఇలాంటి వారికి మల్లి ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఆరు గ్యారంటీలు సరిగ్గా నెరవేర్చలేదని జీవన్ రెడ్డిని గెలిపించి ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన అన్నారు. నిజామాబాద్ రూరల్ ప్రజలకు తను ఎంతో అభివృద్ధి చేశానని తన అభివృద్ధి చూసి బిఆర్ఎస్ ఓటు వేయాలని రానున్న లోక్ సభ ఎన్నికల్లో తాను ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను కావున జిల్లా ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజి గౌడ్, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్, స్థానిక ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజ్ పాల్, సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.



# పాస్టర్స్ పెలోషిఫ్ ఆధ్వర్యంలో దేశం కొరకు ప్రార్ధన

**సూర్యాపేట, విశాలభారతి:** ఆత్మకూర్ (యస్ ) మండల కేంద్రంలోని నెమ్మికల్ గ్రామం లో డబ్ల్యూ. యం. ఇ. షాలోమ్ ప్రార్ధన మందిరం నందు సోమవారం ఆత్మకూర్ యస్ మండలం అధ్యక్షులు రెవ. డా. జి. శాంతయ్య ఆధ్వర్యంలో కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమనికి సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ హజరై మాట్లాడుతూ భారత దేశ సమైక్యత కొరకు పాటుపడాలని,భారత దేశం సెక్యులర్ దేశమని, అన్ని మతాలకు, కులాలకు భిన్నత్వం లో ఏకత్వమని అన్నారు. ఈ సందర్బంగా సూర్యాపేట పట్టణ అధ్యక్షులు ఐ. పి.సి. ఎలషడ్డాయి ప్రార్ధన మందిరం తాళ్లగడ్డ పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ లు పాల్గొని దేశం కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. వాక్యపదేశకులు రెవ. డా. పంది మార్క్ ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ యడవెల్లి అబ్రాహాము, రెవ. పుల్లూరు బోయాజ్, పాస్టర్ సూరబోయిన దావీదు, శ్యాగ యాకోబు, బానోత్ సుధాకర్, దారావత్ సైదా నాయక్, నకిరేకంటి సైమన్, బొల్లెద్దు మోజెస్, చిల్కూరి బాలరాజు, నర్సింహా చారి,పాస్టర్ రెవ. డా. జలగం జేమ్స్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం ప్రక్రియ వేగవంతం చేయాలి

- ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు పంపండి
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం సూర్యాపేట మండలం ఇమాంపేట లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు 354.896 మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా ఉందని ఇప్పటివరకు 241.000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని తెలిపారు. రైతులు తాలు, ధాన్యం తేమశాతం 17 మించకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తేవాలని, అక్కడే ఉన్న రైతులతో మాట్లాడి ధాన్యం తేమశాతం మిషన్ ద్వారా పరిశీలించారు. కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదిశగా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 281 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం శుద్ధి యంత్రాలు, తేమశాతం మిషన్లు,టార్పాలిన్లు, గొనె సంచులు అందుబాటులో ఉంచాలని అలాగే టెంట్లు, నీటి వసతి కల్పించాలని అలాగే వేసవి దృష్ట్యా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎక్కడ కూడా రైతులు దళారుల చేతిలో మోస పోకుండా వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. తదుపరి పెన్ పహాడ్ లోని శ్రీ వెంకట సాయి రైస్ మిల్లును తనిఖీ చేసి ధాన్యం నిలువలు పరిశీలించి సి.ఎం.ఆర్ ధాన్యం ఎఫ్.సి.ఐ కి చెల్లించాలని అలాగే ప్రస్తుతం బాయిల్డ్ రైస్ ఎఫ్.సి.ఐ కి కేటాయించిన ప్రకారం వెంటనే అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఓ మోహన్ బాబు, తహసీల్దార్లు శ్యామ్ సుందర్ రెడ్డి, మహీందర్ రెడ్డి, డి.టి నాగలక్ష్మి, డిపిఎం లక్ష్మి నారాయణ,ఎపిఎంలు వెంకయ్య, బాబు , ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు దొందు దొందే

- హిందుత్వం పేరుతో ఓట్లు అడుగుతున్న బిజెపి
- టి.జీవన్ రెడ్డి



**ధర్పల్లి, విశాల భారతి,:** ధర్పల్లి మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా న్యూ మున్నూరు కాపు సంఘంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం, చేరికల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి జీవన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్.ఆర్. భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా లోక్ సభ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. పసుపు బోర్డు తీసుకువచ్చా అని చెప్పిన ధర్మపురి అరవింద్ నిజాంబాద్ జిల్లాలో ఎక్కడ ఏర్పాటు చేశారు చూపించాలని అన్నారు. చేసింది ఏమీ లేదని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని అన్నారు. బిజెపి,బిఆర్ఎస్ రెండు పార్టీలు దొందు దొందే అని అన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఒకటి తర్వాత ఒకటి అన్ని అమలు అవుతాయని కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు భరోసా ఉందని వచ్చే ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన హందన్,మాజీ ఎమ్మెల్సీ అరికల నర్సారెడ్డి తదితరుల పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**ఆర్మూర్, విశాల భారతి** ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి శివారులో పేకాట స్థావరంపై ఆర్మూర్ పోలీసులు ఆదివారం దాడి చేసినట్టు తెలిసింది. ఆరుగురు పేకాట రాయుళ్లను పట్టుకున్నారు. వారి వద్ద నుండి పదివేలపైన నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేశారా లేదా అనే విషయం తెలియ రాలేదు.




# రిఫ్రీజీరేటర్ ను ప్రారంభించిన ఎస్పీ

**మహబూబాబాద్, విశాలభారతి:** జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో త్రాగు నీటి కొరకు వాటర్ డిస్పెన్సర్ రిఫ్రీజీరేటర్ ను సిబ్బంది కొరకు ప్రారంభించడం జరిగింది. ఎండాకాలం కనుక పోలీస్ సిబ్బంది చల్లని నీరు త్రాగలనీ ఉదేశ్యం తో జిల్లా పోలీస్ కార్యాలయంలో త్రాగు నీటి రిఫ్రీజీరేటర్స్ ను ప్రారంభించడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్ , నెత్రుత్వంలో వెల్ఫేర్ సాంబా శివరావు, ఈ వాటర్ రిఫ్రీజీరాటర్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ జోగుల చన్నయ్య, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్,ఆర్.ఐ వెల్ఫేర్ సాంబ శివరావు, ఆర్.ఐ సోమల్లు, ఆర్. ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త జీవనానికి గుర్తుగా ఉగాది పండుగ



**ఆర్మూర్, విశాల భారతి** ప్రతి సంవత్సరం పంచాంగం ప్రకారం ఉగాదికి ఒక పేరు ఉంటుంది. యుగాది' అది 'అనే పదాలు కలిసి ఉగాది ఏర్పడిందని యుగం అంటే వయస్సు.. ఆది అంటే ప్రారంభం అని అర్థం ప్రాంతాలను బట్టి ఉగాది పండుగకు వేరువేరు పేర్లతో జరుపుకుంటారు. మహారాష్ట్రలో ఉగాది పండుగను 'గుడి పడ్వ 'అనే పేరుతో జరుపుకుంటారు. బెంగాలీలు పోయిలా బై శాక్, సిక్కులు వైశాకి, మలయాళీలు విషు అనే పేర్లతో జరుపుకుంటారు.

**ఉగాది పండుగ విశేషాలు:**

మత్స్య అవతారం ధరించిన విష్ణుమూర్తి సోమకుని సంవారించి వేదాలను బ్రహ్మకు అప్పగించిన సందర్భంగా ఉగాది పండుగ ఆచరణలోకి వచ్చిందని పండితులు చెబుతారు. బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్రమాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేల సమగ్రంగా సృష్టించాడని అంటారు. కాల, గణనాన్ని, గ్రహ, నక్షత్ర ,రుతు, మాస, వర్ష, వర్షాధితులను బ్రహ్మదేవుడు వర్తింపజేశారని పెద్దల భవన శ్రీరాముడు విక్రమాదిక్తుడు శాలివాహనుడు రాజ్యాధికారం స్వీకరించి పట్టాభిషేకులైన రోజు కూడా ఉగాది. వసంత ఋతువు కూడా ప్రారంభమవుతుంది. జీవితంలో కొత్త జీవనానికి గుర్తుగా ఉగాది పండుగను జరుపుకుంటారు. ఉగాది రోజున పంచాంగ శ్రవణం వింటే మంచిదని ప్రజలు అంటుంటారు పంచాంగం వినడం అనేది ఆనవాయితీగా వస్తుంది.

# బెంబేలెత్తిస్తున్న నిమ్మకాయ ధర

**ఆర్మూర్, విశాల భారతి** నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రంలో జరిగే సంతలో నిమ్మకాయ ధరలు చూసి కొనుగోలుదారులు జంకుతున్నారు. ఒక్క నిమ్మకాయ ధర పది రూపాయలు, ఇరవై రూపాయలకు మూడు నిమ్మకాయలు విక్రయిస్తున్నారు. నిమ్మ సాగుబడి తగ్గడంతో ధరలు పెరిగినట్లు తెలుస్తోంది. ఒకవైపు సామాన్య ప్రజలను కూరగాయల ధరలు పెరిగి ఇబ్బందులను కలిగిస్తున్నాయి. అదేవిధంగా కొన్ని రోజులు ఉల్లి కూడా కొనకముందే కన్నీరు తెచ్చింది ఇప్పుడు నిమ్మకాయ వంతు వచ్చిందని అనుకుంటున్నారు.



# మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి



**మంచిర్యాల, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యు.పి.ఎస్.సి. సివిల్ సర్వీసెస్2025 ప్రవేశ పరీక్ష కోసం 202425 విద్యా సంవత్సరంలో 100 మంది అర్హత కలిగిన మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్టో ప్రవేశం కోసం సాధారణ/ ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థుల నుండి ఈ నెల 22వ తేదీ వరకు ఆన్లైన్లో www.tmreistelangana.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 28వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీసర్కిల్లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన జరుగుతుందని, రిజర్వేషన్ నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33 శాతం, అన్ని రిజర్వ్ కేటగిరీలలో దివ్యాంగులకు 5 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అర్హత, ఆసక్తిగల మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్, సిఖ్, జైన్, బుద్ధిష్ట్, పార్సి) అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు ఆన్లైన్లో, 04023236112 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.



# విశాల భారతి కథనానికి కదిలిన అధికారులు

- గర్రెపల్లిలోని బావిని పరిశీలించిన అధికారులు
- మిషన్ భగీరథ వాటర్ సప్లై చేసిన అధికారులు
- విశాల భారతి దినపత్రికకు గ్రామస్తులు ధన్యవాదాలు

**సైదాపూర్, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమారం గ్రామ పరిధిలోని గర్రెపల్లి మంచినీటి బావిలో తాగునీరు కలుషితం అయిందని.. స్నానాలు చేస్తే దురదలేస్తుందని, మిషన్ భగీరథ వాటర్ రాక నానా ఇబ్బందులు పడుతున్నామని వచ్చిన కథనంపై స్పందించిన సంబంధిత శాఖల అధికారులు సోమవారం గర్రెపల్లికి చేరుకొని మంచి నీళ్ల బావిని పరిశీలించి, గ్రామస్తుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే హుటా హుటున మిషన్ భగీరథ వాటర్ సప్లై చేశారు. బావిలో ఉన్న పుటిక మట్టి తీసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని,మిషన్ భగీరథ వాటర్ ప్రతిరోజు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామస్తుల సమస్యను గుర్తించి వెంటనే గ్రామానికి వచ్చి మిషన్ భగీరథ వాటర్ సప్లై చేసిన అధికారులకు, విశాల భారతి పత్రికకు దోకిడి తిరుపతి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గిరీష్ బాబు,గ్రిడ్ ఏఈ శ్రీనివాస్,స్పెషల్ ఆఫీసర్ సురేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



# క్రోధి నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

**వనపర్తి విశాల భారతి::** ఓరుగంటి మనోహర్ శర్మ రచించిన శ్రీ క్రోధినామా సంవత్సర ఉగాది పంచాంగాన్ని రావుల సోమవారం అవిష్కరించారు. అనంతరం పంచాంగాన్ని రచించిన ఓరుగంటి నాగరాజును సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆకాంక్షాన్ని నెరవేరాలని కోరారు. సమృద్ధిగా వానలు కురిసి, రైతు కుటుంబాలలో ఆనందం వెదజల్లాలని అన్నారు. రావుల చంద్ర శేఖర్ రెడ్డి వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, బాలు నాయుడు, ముద్దుసార్,అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ, ధార్మికత, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ

- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి

**వనపర్తి విశాల భారతి::** క్రమశిక్షణ, ధార్మికత, దాతృత్యానికి రంజాన్ పండుగ ప్రతిక అని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పవిత్ర రంజాన్ పండుగ సందర్బంగా ముస్లిం సోదరులకు రావుల ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. పట్టణంలోని 13మజీద్ లను స్వయంగా సందర్శించి ఇఫ్తార్ ఇచ్చారు.ఈ సందర్బంగా మౌజాంలను, ఇమామ్ సాబ్ లను సన్మానించారు. అనంతరం జామా మజీద్ నందు ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దీక్షతో ఉపవాసాలు నిర్వహించే ముస్లిం సోదరులకు శుభాకాంక్షలతో పాటు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ కౌన్సిలర్స్ సమద్,నాగన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓసి అందజేత

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ మండలం బోదేపల్లి గ్రామానికి చెందిన యం.నివేదిత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరారు. వైద్య సహాయం కోసం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించారు. ఆయన వేంటనే చికిత్స ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2 లక్షల 50 వేల ఎల్ఓసిని మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు.బాధిత కుటుంబ సభ్యులు ముత్యాల సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు



## మాత సామరస్యానికి రంజాన్ ప్రతీక

### తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ • తీగల గిరిధర్ రెడ్డి





నూతన కల్, విశాలభారతి: మాత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతికని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు తీగల ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. అనంతరం జామా మజీద్ నందు ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దీక్షతో ఉపవాసాలు నిర్వహించే ముస్లిం సోదరులకు శుభాకాంక్షలతో పాటు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు,నాయకులు ప్రజల పాల్గొన్నారు.

## ప్రజలకు వినయ్ కుమార్ ఉగాది శుభాకాంక్షలు



**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అధికారులకు, నాయకులకు, ప్రజలకు ఆర్మూర్ నియోజక వర్గ ఇంఛార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి శ్రీ క్రోది నామ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలు అంకితభావంతో సైనికుల్లా కష్టపడాలని తెలిపారు. ఈ ఏడాదిలో ప్రజలకు శుభం కలగాలని సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరారు.

## జిల్లా ప్రజలకు ఉగాది రంజాన్ శుభాకాంక్షలు



**వనపర్తి, విశాల భారతి:**జిల్లా ప్రజలకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఉగాది, రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే గొప్ప పండుగ రంజాన్ అని పేర్కొన్నారు.



## 'బీజేపీతోనే దేశాభివృద్ధి'

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
దేశాభివృద్ధి భారతీయ జనతాపార్టీతోనే సాధ్యమని, మోదీ నేతృత్వంలో ప్రపంచానికి దేశం దిక్సూచిగా మారిందని భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. ఆదివారం రాత్రి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ పాలనలో దేశం తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. భారత్‌ను ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. ప్రజలు మరోసారి అధికారమిస్తే భారత్ ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా మారడం ఖాయమన్నారు. ప్రస్తుతం దేశ ప్రజలంతా బీజేపీ ఇష్టపడుతున్నారని అన్నారు. మోదీ వల్లే దేశంలో స్వచ్ఛమైన, పారదర్శకమైన పాలన సాధ్యమన్నారు. దేశంలోని మారుమూల ప్రాంత పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. భువనగిరిలో గతంలో ఎంపీగా పనిచేసిన అనుభవం ఉందని, మరోసారి తనను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని బూర నర్సయ్యగౌడ్ అన్నారు. బీజేపీ అగ్రనేతల సహకారంతో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, నోముల దయానంద్‌గౌడ్, తూళ్ల నర్సింహగౌడ్, బీజేపీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్, ఎలిమినేటి నర్సింహారెడ్డి, నోముల కార్తీక్‌గౌడ్, కుంభం శివగౌడ్, దార వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాల ద్వారా స్థిరమైన పోషణ, ఆరోగ్యం

- గీతం కార్యశాలలో వక్తలు

**పటాన్ చెరు,విశాలభారతి**:
చిరుధాన్యాలు (మిల్లెట్లు), నిర్లక్ష్యానికి గురై ఇప్పటి వరకు ఉపయోగించని ఇతర జాతుల వినియోగం ద్వారా స్థిరమైన పోషణ, ఆరోగ్యాన్ని ప్రోత్సహించవచ్చని వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో 'వ్యవసాయఆహార పర్యావరణ వ్యవస్థలో చిరుధాన్యాలు, తినదగిన అడవి జాతులను ప్రధాన స్రవంతిలోకి తేవడం' అనే అంశంపై సోమవారం కార్యశాల నిర్వహించారు.
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ హెల్త్ అండ్ ఇన్నోవేషన్ (సీహెచ్ఎడబ్ల్యూఐ), బ్రిటన్ లోని, కోవెంట్రీ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ అగ్రోకాలజీ, వాటర్ అండ్ రెసిలెన్స్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఈ కార్యశాలలో సలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. బాధ్యతాయుతమైన, స్థిరమైన ఆహార భద్రత, పోషకాహారంలో ఆవిష్కరణ కోసం ప్రతిపాదనలను చర్చించి అభివృద్ధి చేయడం, ముఖ్యంగా చిరుధాన్యాలు, ఇతర వినియోగించని ఆహారాలపై వారు ప్రత్యేకంగా దృష్టిసారించారు. వాటి వినియోగానికి సంబంధించిన సవాళ్లన్ని చర్చించారు. తొలుత, ఫుడ్ సెన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ కె.ఉమాదేవి, క్యాంపస్ లెఫ్ట్ డీన్ ప్రొఫెసర్ బాల్కుమార్: గురునాథ్ మార్తీ గీతమ్ లోని సెంటర్ ఫర్ హెల్త్ అండ్ ఇన్నోవేషన్ గురించి ఇతర వక్తలకు పరిచయం చేసి, దాని భవిష్య ప్రణాళికలను వివరించారు. కోవెంట్రీ వర్సిటీకి చెందిన డాక్టర్ లోపాముద్ర సట్నాయక్ సక్సేనా, ప్రొఫెసర్ న్యూ చార్లెస్వర్త్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ మిల్లెట్స్ రీసెర్చ్కి చెందిన డాక్టర్ పి.ఎం. మాలతి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ఆహారం, పోషకాహార విభాగానికి చెందిన ప్రొఫెసర్ టీ.ఎం. హిమవతి, ఒడిస్సా మిల్లెట్ మిషన్కు. చెందిన దినేష్ బాలం, వాసన్కు చెందిన జయప్రకాష్, రిచ్ నుంచి డాక్టర్ జోనాథన్ ఫిలాయ్, మిల్లెనోవా ఫుడ్స్. వ్యవస్థాపకురాలు సౌమ్య ముందారపు తదితరులు పోషకాహార సమస్యలను పరిష్కరించడానికి తమ పరిశోధన సహకారం అందించడంతో పాటు చిరుధాన్యాల సేద్యంపై వాతావరణ మార్పుల ప్రభావాన్ని వివరించారు. ఈ కార్యశాలను డాక్టర్ జి.నిహారిక, డాక్టర్ శృతి పావగాడి, శ్వేత గండికోటి విజయవంతంగా నిర్వహించారు. ఆహారం, సాంకేతికత రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ కట్టుబడి ఉందన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
యాచారం మండల ప్రజలకు బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నేటి నుంచి శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభమవుందని ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, కోరికలు నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలు చాటి చెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.



## గొట్టిముక్కల పద్మారావు తో పలువురు నేతల సమావేశం

**కూకట్ పల్లి,విశాలభారతి**:
మాజీ మంత్రి, ప్రస్తుత శాసనమండలి సభ్యులు, పట్నం మహేందర్ రెడ్డి సోమవారం సీనియర్ రాజకీయ నాయకులు గొట్టుముక్కుల పద్మారావును మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి గొట్టుముక్కుల పద్మారావు సానుకూలంగా స్పందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భేటీలో భాగంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలు, జరుగుతున్న పరిణామాలపై సుధీర్ఘంగా చర్చకు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్, మేకల మైఖేల్, మహిళా నాయకురాలు దుర్గారాణి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో పారిశుధ్య కార్మికులు జాగ్రత్తలు పాటించాలి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
వేసవి కాలంలో ఉష్ణోగ్రతల పెరుగుదల దృష్ట్యా పారిశుధ్య కార్మికులు జాగ్రత్తలు పాటించాలని, తమతమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి సూచించారు. సోమవారం కమిషనర్ సత్యనారాయణరెడ్డితో కలిసి ఇంజాపూర్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో కార్మికుల పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పారిశుధ్యానికి ప్రాధాన్యమిస్తున్నామని, ప్రజలంతా సహకరించాలని కోరారు. ఇంటింట చెత్త సేకరణ 100శాతం జరగాలని, ఆరుబయట చెత్త వేయొద్దని సూచించారు. లేదంటే భారీ జరిమానా తప్పదని హెచ్చరించారు. రోడ్డుకు ఇరువైపులా పొదలను, తొలగించుట, గుంతలను పూడ్చుట, రోడ్లను చదునుచేయుట, ప్లాస్టిక్ సేకరణ, ఫాగింగ్ చేయుట, దోమల లార్వాను నివారించే రసాయనాలను పిచికారి చేయాలన్నారు. ఈ క్రమంలో కార్మికులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని, వేసవిలో ఎండలు మండుతున్నందున ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, నగేశ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరీశ్, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, జవాన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గాంధీ ని కలిసిన శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ అసోసియేషన్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**
కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే గాంధీని శాలవతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శ్రీ రామ్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు.ఏ చిన్న సమస్య తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కాలనీ వాసులకు తెలియచేసారు.అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శివ కుమార్,ఉపాధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, వెంకటేశ్వర రావు,కోశాధికారి చంద్ర మౌళి,ప్రధాన కార్యదర్శి టి. వెంకట రమణ,కార్య నిర్వహణ అధ్యక్షులు మేడిశెట్టి రాము జాయింట్ సెక్రటరీ నర్సింహారెడ్డి ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా నారాయణమ్మ, వసంత. మనోజ్,గురుమూర్తి, మహేందర్ సింగ్,ధనుంజయ, పుల్లయ్య,భాస్కర్ రావు,రాజ గోపాల్,పి.పుల్లయ్య, సలహా దారులుగా ఆకుల సోమయ్య, కే.ఏ పాత్రుడు, షేక్ కాసిన్ని పేర, , సాంబ శివరావు, బంగారెడ్డి ,జెటి సెక్రటరీ: నర్సింహారెడ్డి, కె. శ్రీనివాస్, వాణి , డా. మల్లేష్, ప్రసాద్ రావు, రఫీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ:,వరాలు, సుధ , తిరుపతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు: వసంతరావు, నారాయణమ్మ, లక్ష్మి, మహేందర్ సింగ్, రెహమాన్, టీవీ నారాయణ, ధనుజే, బి. పుల్లయ్య, ఈశ్వరయ్య, గురుమూర్తి బాస్కర్ రావు సోమయ్య., పత్రుడు, పగిడి వేంకటేశ్వరులు. జర్నలిస్టు విజయ్ తదితరులు పాల్గొన్నారు,



## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**రంజాన్ మాసంలో వచ్చే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. రంజాన్ పండుగ మాసాన్ని పురస్కరించుకుని హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీలో మైనారిటీ నాయకురాలు షబాన ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్ ఏ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని,రంజాన్ మాసంలో నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం,శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తుందన్నారు. రంజాన్ పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినదించదగ్గ విషయమన్నారు. తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బాలింగ్ గౌతమ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మిద్దెల మల్లారెడ్డి,నిమ్మల రామకృష్ణ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, షేక్ జమీర్ ,సబీర్, మల్లేష్‌గౌడ్,సాదిక్, అంజాద్ మరియు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 10 నుండి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

- ప్రచార షెడ్యూల్ విడుదల చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- కెసిఆర్ నాయకత్వంలో మెదక్ లో హ్యాట్రిక్ విజయాన్ని సాధిస్తాం



**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంటు ఎన్నికల ప్రచార షెడ్యూలును ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో విడుదల చేశారు.
సోమవారం నియోజకవర్గ పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీలు, డివిజన్లు, మండలాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. రాబోయే నెల రోజుల పాటు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 10వ తేదీన పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ రెడ్డి దేవాలయం ఆవరణలో ప్రచార రథాలకు వాహన పూజలు ప్రారంభించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల, మున్సిపల్, డివిజన్లో స్థాయిలో ప్రస్తుతం స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు నేతృత్వంలో పటాన్ చెరు నియోజకవర్గం నుండి వెంకట్రామ్ రెడ్డికి భారీ మెజారిటీ అందిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు

- కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి.



**మేడిపల్లి,విశాలభారతీ:**
ఉగాది సందర్భంగా పీర్జాదిగూడ పట్టణ ప్రజలకు కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని,ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్

మంగళవారం,
09.04. 2023
హైదరాబాద్



## టీం 8 సోషల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- **సమాజ సేవా మన ధర్మం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**కూకట్ పల్లి, విశాలభారతి**: మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ కు చెందిన టీం 8 సోషల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫతెనగర్ వార్డ్ కార్యాలయ ప్రాంగణం లో అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామయోగి గుప్త, వీరేశం గుప్తా, నాగేశ్వరరావు గుప్తా, సత్యం గుప్తా, వాసు గుప్తా, పుల్లయ్య గుప్తా, సత్యం గుప్తా నాగేశ్వరరావు గుప్తా పాల్గొన్నారు.



## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

- **ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ కి చెందిన శ్రీనుకి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.1.5లక్షలు మంజూరయ్యాయి. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారులకు చెక్కురుపైన నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.



## భూ ఆరోగ్యంతోనే ఉత్పత్తి పెంపు సుస్థిర వ్యవసాయం

**జలాల్ పూర్, బొమ్మలరామారం:** భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే పంట దిగుబడి పెంచుకోవడంతో పాటు సుస్థిర వ్యవసాయానికి వీలు కలుగుతుందని ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ రీసర్చ్ ఫెల్లో కత్తెరసాల శ్రీనివాస్ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలం జలాల్ పూర్ గ్రామంలోని వ్యవసాయ కమతాల్లో రైతుల సమక్షంలో కత్తెరసాల శ్రీనివాస్ సోమవారం భూ ఆరోగ్య (భూసార ) పరీక్షలను నిర్వహించారు. పంట భూముల్లో ఆమ్ల, క్షార గుణాలు ఎలా ఉన్నాయి అనే అంశంపై ఆయన శాస్త్రీయ ఉపకరణాల ద్వారా భూమి ఆరోగ్య పరీక్ష లను నిర్వహించారు. పాడి పశువులు, ఇతర వనరుల ద్వారా లభించే సాంప్రదాయ ఎరువులను పంట భూముల్లో ఉపయోగించాలని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి చేయాలని ఆయన రైతులకు సూచించారు. పంట కోత తర్వాత వ్యర్థాలను భూమిలో తగలబెట్టడం వల్ల భూమి సారం కోల్పోయే అవకాశం ఉందని అందువల్ల పంట వ్యర్థాలను భూమి లోపలనే ఉంచడం లేదా ఒక పక్కన తగులబెట్టడం చేయాలని కోరారు. పంట భూమిని నాగలితో గాని, ట్రాక్టర్ తో గాని ఐదు ఇంచులకు మించి దున్నకూడదని ఆయన రైతులకు సూచించారు. పంట భూముల ఆరోగ్యం క్షీణించడంపై కత్తెరసాల శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. నేటి తరానికే కాకుండా భవిష్యత్ తరాలకు పంట భూములను అందించాలంటే భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వివిధ రకాల వ్యవసాయ కమతాల్లో ఏ .. ఏ ..పంటలు పండించుకోవచ్చు అనే అంశాన్ని ఆయన రైతులకు వివరించి చెప్పారు. వరి పొలాల్లో ఎంత మేరకు డిఏపి, యూరియా, పొటాష్ లను వాడాలి అనే అంశాన్ని వివరంగా చెప్పారు . జలాల్ పూర్ గ్రామ పెద్దలు, సీనియర్ రైతు గుమ్మడి ప్రవీణ్ రెడ్డి వివిధ రకాల వ్యవసాయ కమతాల వద్దకు భూ ఆరోగ్య పరీక్షల నిమిత్తం కత్తెరసాల శ్రీనివాసును తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో జలాల్ పూర్ రైతులు గుమ్మడి సత్తిరెడ్డి,గుమ్మడి మల్లారెడ్డి, కౌకుట్ల అంజిరెడ్డి, అనగాని కృష్ణ, గుమ్మడి ప్రవీణ్ రెడ్డి, జాగిల్లాపురం బిక్షపతి, సంజీవరెడ్డి, జి .అంజిరెడ్డి నరసింహ రెడ్డి, డి. యాదగిరి, అబ్దుల్ సలీం, మల్లేష్ లతోపాటు ఓయూ మరో సీనియర్ రీసెర్చ్ ఫెలో కుమ్మరి నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.



## జానపహాడ్ మసీద్ కు నీటి మోటార్ ను బహుకరణ

**పాలకీడు,విశాలభారతి:** పాలకవీడు మండలం కేంద్రం లోని జాన్ పహాడ్ గ్రామ మసీద్ నందు రంజాన్ పండుగ సందర్భంగా పాలకీడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారావు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ ఇఫ్తార్ విందులో పాలకీడు మండలం లోని ప్రముఖులు పాల్గొన్నారు. ఇట్టి ఇఫ్తార్ విందుకు వచ్చిన పాలకీడు ఎంపీపీ భూక్యా గోపాలును నీటి వసతి కోసం ముస్లిం సోదరులు ఒక నీటి మోటార్ అవసరం ఉన్నది అని అడుగగా అడుగగా వెంటనే సుమారు 15,000/00 రూపాయలు గల సి.ఆర్.ఐ మోటర్ ను (పదిహేను వేల రూపాయిలు) నీటి వసతి నిమిత్తం ముస్లిం సోదరులకు అడిగిన వెంటనే మోటర్ ను పాలకవీడు మండల ఎంపిపీ భూఖ్యా గోపాల్ నాయక్ ముస్లిం సోదరులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాలకవీడు మండల జడ్పీటీసీ మాలోతు బుజ్జి మోతీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, డి.సి.ఎల్. సిజియం నాగమల్లేశ్వరావు,నరసింహారావు, అందె రాజు,మాజీ సర్పంచ్ కృష్ణా నాయక్, సైదా నాయక్,షేక్ బాలసైదా,పీర్ సాహెబ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



## హిందువునని గర్వపడుతున్నా

- **బీఫ్ వివాదంపై కంగనా కౌంటర్**
- **కాంగ్రెస్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో క్లారిటీ**
- **బీజేపీ నేత, నటి కంగనా రనౌత్**

**విశాలభారతి, వెబ్ డెస్క్:**

బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ ఈ లోక్‌సభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోటీ చేయనున్నారు. టికెట్ ప్రకటించినప్పటి నుంచి ఆమె పొలిటికల్ కామెంట్స్ చేస్తూనే ఉన్నారు. అయితే...ఆమెపై కొందరు విమర్శలూ మొదలు పెట్టారు. ఒకప్పుడు కంగనా రనౌత్ బీఫ్ తినేదని, ఇప్పుడు హిందువులకు మద్దతుగా మాట్లాడుతున్నారంటూ కొందరు ప్రచారం చేశారు. ఈ ఆరోపణలపై ఆమె తీవ్రంగా స్పందించారు. ఇవన్నీ పుకార్లేనని తేల్చి చెప్పారు. తనను తాను హిందువు అని చెప్పుకోడానికి చాలా గర్వపడతానని స్పష్టం చేశారు. X వేదికగా ఓ సుదీర్ఘమైన పోస్ట్ పెట్టి ఆ ఆరోపణల్ని ఖండించారు. కాంగ్రెస్ నేత విజయ్ వదెట్టివర్ కంగనాపై ఈ ఆరోపణలు చేశారు. ఒకప్పుడు కంగనా బీఫ్ తిని చాలా బాగుందంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారని, ఇప్పుడు ఆమెకే బీజేపీ టికెట్ ఇచ్చిందని విమర్శించారు. అవినీతి నేతలకు ఆ పార్టీ ఆహ్వానం పలుకుతోందని ఆరోపించారు.





## కాంగ్రెస్ మతసామరస్యం కోసం పాటుపడుతుంది

- **ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సి రెడ్డి**

**తొర్రూరు, విశాలభారతి:** నియోజక వర్గంలోనీ శ్రీనివాస గార్డెన్లో ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సి రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని మానవాళి శ్రేయస్సు కోసం నెల రోజుల పాటు ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష పాటించడం అభినందనీయని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ మతసామరస్యం కోసం పాటుపడుతుంటే, బిజెపి పార్టీ మాత్రం మతాల మధ్య చిచ్చు పెడుతోందని వాపోయారు, ప్రస్తుత ఎలక్షన్ల అనంతరం తమ సమస్యలు దరఖాస్తు రూపంలో అందజేసినట్లయితే పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సి రెడ్డి ముస్లిం సోదరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తిరుపతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, వార్డు కౌన్సిలర్లు, ముస్లిం మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.




## యశస్విని రెడ్డి గెలుపుతో రాక్షస పాలనకు అంతం : మాజీ మంత్రి కడియం

**విశాలభారతి, తొర్రూరు**: పాలకుర్తి గడ్డ మీద యశస్విని రెడ్డి గెలిచి రాక్షస పాలనకు అంతం పలికిందని మాజీ మంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పాలకుర్తిలో సృష్టించిన ప్రభంజనం రాష్ట్ర స్థాయిలో అందరి దృష్టిని ఆకట్టుకున్నారని కొనియాడారు. సోమవారం తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో, పట్టణ పార్టీ ముఖ్యనాయకులతో రానున్న పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి కుటుంబంతో తనకున్న 15 ఏళ్ల అనుబంధాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరానని ఆయన పేర్కొన్నారు. అదే స్పూర్తితో ప్రజలందరికీ సేవలు అందించాలని కడియం కావ్య ముందుకు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "డోర్లు తెరిచి... పాలకుర్తిలో బీఆర్ఎస్ ను ఖాళీ చేయిస్తాం. అన్ని వర్గాల నేతలు తమతో టచ్ లో ఉన్నారు.. చేర్చుకునే టైం వచ్చింది, ఇక ఊరూరా చేరికలను నిర్వహిస్తాం, కాంగ్రెస్ కండువాలు కప్పి పండుగ చేస్తాం." అన్నారు. పాతోళ్లు ఎవ్వరూ అనవసరంగా పరేషాన్ కావద్దని, మీరు పడిన కష్టం మాకు తెలుసనీ, వారందరికీ అండగా మేము ఉన్నామని భరోసానిచ్చారు. నిరాధార విమర్శలు, అవాస్తవ ఆరోపణలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని, సోషల్ మీడియాను విరివిగా వాడుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చాటాలని, అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువ మెజారిటీ అందించాలన్నారు.. కలిసి కట్టుగా పనిచేసి ఎంపీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, పట్టణ, మరియు మండల పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

### భారతజెండాను కించపరిచిన

## మాల్దీవ్స్ మంత్రి

**తప్పు తెలుసుకుని క్షమాపణలు • సోషల్ మీడియాలో పోస్ట్**

**విశాలభారతి, వెబ్ డెస్క్:**

సస్పెన్షన్‌కి గురైన మాల్దీవ్స్ మంత్రి ఇటీవల సోషల్ మీడియాలో ఓ వివాదాస్పద పోస్ట్ పెట్టారు. భారతదేశ త్రివర్ణ పతాకాన్ని కించపరుస్తూ ఆమె చేసిన పోస్ట్ పెద్ద దుమారం రేపింది. తీవ్ర విమర్శలు రావడం వల్ల ఆమె క్షమాపణలు చెప్పారు. అయితే...ఆమె ప్రతిపక్ష పార్టీని విమర్శిస్తూ పోస్ట్ చేసినప్పటికీ అందులో అశోక చక్రం ఉండడం వల్ల భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. భారత్, మాల్దీవ్స్ మధ్య ఇప్పటికే విభేదాలు ముదిరిన నేపథ్యంలో ఆమె ఈ పోస్ట్ పెట్టడం అలజడి సృష్టించింది. భారతదేశ త్రివర్ణ పతాకంలోని అశోక చక్రాన్ని ఆమె కించపరిచారంటూ కొందరు తీవ్రంగా మండి పడ్డారు. ఫలితంగా ఆమె వెంటనే ఆ పోస్ట్‌ని డిలీట్ చేశారు మరియం షియునా. మరియంపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ చాలా మంది పోస్ట్‌లు పెట్టారు. ఆ ట్వీట్‌కి మాల్దీవ్స్ అధ్యక్షుడు ముయిజూని ట్యాగ్ చేశారు. ఇది గమనించిన ఆమె ఆ పోస్ట్‌ని తొలగించక తప్పలేదు.




## 5 రోజులు బ్యాంకులకు సెలవులు

**విశాలభారతి,హైదరాబాద్,**

సెలవులు, వారాంతాలు సహా వివిధ కారణాలతో ఈ వారంలో 5 రోజుల పాటు బ్యాంకులు మూత పడనున్నాయి. దేశ వ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా అన్ని జాతీయ బ్యాంకులు ఏప్రిల్ 9 మంగళవారం గుడి పడ్వా, ఉగాది, ఏప్రిల్ 10 బుధవారం బోహాగ్ బిహు, ఈద్, ఏప్రిల్ 11 గురువారం రంజాన్, ఏప్రిల్ 13 రెండవ శనివారం, ఏప్రిల్ 14 ఆదివారం మూత పడనున్నాయి.



## మారేడుపల్లి లో ఈటల రాజేందర్ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్

- **లేపాక్షి కాలనీలో సాయిబాబా దేవాలయంలో పూజలు**

**విశాలభారతి, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** మారేడుపల్లి డబల్ బెడ్ రూమ్, సికింద్రాబాద్ వంజర బస్తి, శివాజీ నగర్ వద్ద మోండ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికా నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ కు మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలతో ముఖాముఖి ఈటల రాజేందర్ వారి ఉద్దేశించి మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. తాను తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్నా, 22 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నా,మీకందరికీ దగ్గరగా ఉన్నాని స్పష్టం చేశారు.హెల్త్ మినిస్టర్‌గా ఉన్న కాలంలో కరోనా విలయతాండవం చేసిందని, మహేంద్ర హిల్స్ ప్రాంతానికి ఆనాడు సందర్శించ వచ్చానని తెలిపారు. ఎందుకంటే ఇక్కడ మొట్టమొదటి కరోనా పేషెంట్ దుబాయ్ నుండి బెంగళూరుకి, అక్కడ నుండి మహేంద్ర హిల్స్‌కి వచ్చాను.అతని వద్దకు వెళ్లడానికి అందరూ భయపడి తలుపులు వేసుకున్నారు. కానీ ఆరోగ్య మంత్రిగా నా బాధ్యత విస్మరించకుండా నేను ఆయన వద్దకు వెళ్లి ఆసుపత్రిలో చేర్పించి అతి దగ్గరగా పర్యవేక్షించాని గుర్తు చేశారు.అప్పట్లో కరోనా పేషంట్ వద్దకు వెళ్లిన మొదటి మంత్రిని నేనే అన్నారు.అప్పట్లో ప్రజలు అనుభవించిన వేదనను ప్రత్యక్షంగా చూసాను. మనం సాధారణంగా రాష్ట్రప్రభుత్వమే అంతా చేస్తోందనుకుంటాం,కానీ కేంద్రప్రభుత్వం తెలంగాణలో 2 లక్షల ఇళ్లను శాంక్షన్ చేసింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ ఘనతను తన ఖాతాలో వేసుకున్నారని ఆరోపించారు.. మొదటి వంద ఇళ్లను కట్టించి, ప్రజలను బస్సులో తీసుకుపోయి ప్రచారం చేసుకున్నారు. పేరు గొప్పగా డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టించినట్లు చెప్పుకున్నారు. మొదటి ఐదేళ్ల పాలనలో ప్రాజెక్టులపై దృష్టి పెట్టానని అందుకే ఇళ్లు కట్టలేకపోయానని చెప్పుకున్నాడు. కానీ కేంద్రప్రభుత్వం నాలుగు కోట్ల ఇళ్లను కట్టించింది. అప్పట్లో కేంద్రప్రభుత్వం తెలంగాణాకు ఎంత సపోర్టు చేసిందో మంత్రిగా ఉన్న నాకు తెలుసు. దేశంలో 80 కోట్ల మందికి కరోనా సమయంలో నుండి పేదలకు మనిషికి ఐదు కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నారు. పేదలకు పల్లెటూర్లలో బహిర్భూమికి పోవాలంటే ఎంతో కష్టంగా ఉండేది. అలాంటిది దేశంలో పేద మహిళలకు ఆత్మగౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశంతో 12 కోట్ల టాయిలెట్లను కట్టించారు ప్రధాని మోదీ.దేశంలో పేదలకు కూడా బ్యాంకు ఎకౌంట్లు ఉండాలనే ఉద్దేశంతో ధన్ జన్ ఖాతాల ద్వారా అందరికీ ఎకౌంట్లను తెరిపించారు. పేదలకు కార్పొరేషన్ వైద్యాన్ని కూడా అందుబాటులోకి తెచ్చి ఐదులక్షల వరకూ ఆయుష్మాన్ భారత్ పథకం కింద కేటాయించారు. చనిపోతే ఇన్సూరెన్స్ పాలసీలను కూడా ఏర్పాటు చేశారు. ప్రమాద వశాత్తూ చనిపోతే 4 లక్షల రూపాయలు, సాధారణ మరణానికి 2 లక్షల రూపాయలు ఇస్తున్నారు.అమెరికా లాంటి సంపన్న దేశాలలోనే పూర్తి డిజిటల్ ట్రాన్సాక్షన్ చేయడానకి పదేళ్ల కాలం పట్టింది. కానీ కేవలం మూడేళ్లలో నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న మన భారత దేశంలో కేవలం మూడేళ్లలోనే డిజిటల్‌గా మారింది.మన దేశంలో దేవాలయాలకు ఎంత ప్రాముఖ్యత ఇస్తారో తెలుసు. దేవాలయాలను మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా చెప్పుకుంటాం. అలాంటి దేవాలయాలను విదేశీ పాలకుల క్రూరచర్యల వల్ల దేవాలయాలను ధ్వంసం చేశారు. రామాయణ ఇతిహాసంలో శ్రీరామచంద్రుని జన్మభూమిగా చెప్పుకునే అయోధ్య దేవాలయాన్ని మొఘల్ పాలకుల కాలంలో ధ్వంసం చేశారు. అప్పటి నుండి మనకు స్వతంత్ర్యం వచ్చాక కూడా కాంగ్రెస్ పాలకులు గుడి కట్టే ధైర్యం చేయలేకపోయారు. కానీ ప్రధాని మోదీ ఎన్నళ్లుగానో హిందువుల కలగా మిగిలిన అయోధ్యరామాలయాన్ని ప్రపంచ స్థాయిలో గొప్పగా కట్టించి ప్రారంభించారు.గతంలో టెక్నాలజీ కోసం జపాన్, చైనా దేశాలపై ఆధారపడే భారత్ నేడు మేకిన్ ఇండియా నినాదంతో ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచంలోనే రెండవస్థానానికి ఎదిగిందంటే అది ప్రధాని మోదీ చలవే.గతంలో ప్రజల ప్రాణాలకు రక్షణే లేదు. ఎప్పుడు ఏ బాంబు పేలుతుందో ఎక్కడికి వెళ్తే ఏం జరుగుతుందో , బయటకు వెళ్తే ఇంటికి తిరిగొస్తామో, లేదో నని బిక్కుబిక్కుమంటూ జీవించేవారు. ఎప్పుడూ జనంతో కిటకిటలాడే లుంబినీ పార్కు, గోకులు ఛాట్, దిల్‌సుఖ్‌నగర్ వంటి ప్రాంతాలలో బాంబులు వేసి, అమాయకుల ప్రాణాలను బలితీసుకున్నారు.ప్రధాని మోదీ పాలనలో నేడు తెలంగాణ ప్రశాంతంగా నిద్రపోతోంది.గతంలో జమ్ము కాశ్మీర్ మరో పాకిస్తాన్‌లా ఉండేది. అక్కడ జాతీయ జెండాను ఎగరవేయాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవలసిందే. కానీ నేడు మన కాశ్మీర్ కూడా మనదేశంలో అంతర్భాగమేనంటూ ఒకే దేశం ఒకే చట్టం తెచ్చి అక్కడ ప్రశాంతతను నెలకొల్పారు.నేడు రైల్వేస్టేషన్లు అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయి. అమెరికా, రష్యా వంటి దేశాలు వారి పార్లమెంటులో మన ప్రధానికి ఘన స్వాగతం పలుకుతున్నారు. ఉక్రెయిన్‌రష్యా యుద్ధంలో భారతీయ విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని క్షేమంగా భారత్‌కు ప్రత్యేక విమానాలలో తీసుకువచ్చిన ఘనత ప్రధాని మోదీదే. ఆయా ప్రభుత్వాధినేతలతో మాట్లాడి యుద్ధానికే విరామం ఇప్పించి, భారతీయులనే కాక అక్కడి యూనివర్సిటీలలో విద్యార్థులందరినీ క్షేమంగా ఆయా దేశాలకు చేర్చారు.ప్రధాని మోదీకి ఎలాంటి బంధుప్రీతి లేదు. తనకు కుటుంబం లేదు. తన కొడుకును సీఎం చేయాలి, పీఎం చేయాలి అని ఇతర పార్టీల మంత్రులలాగ వ్యామోహాలు లేవు. 140 కోట్ల భారతీయు లంతా తనకు కుటుంబమేనని గర్వంగా చెప్పుకుంటారు. భారతీయులందరి సంక్షేమం కోసం పని చేస్తున్న మన ప్రధాని మోదీకి, భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేసి గెలిపించవలసిందిగా ప్రార్థించుచున్నాను.అలాగే మారేడుపల్లి లో ని లేపాక్షి కాలనీలో సాయిబాబా దేవాలయంని,అలాగే శివాజీ నగర్ లోని పురాతన శివాలయం ని సందర్శించి ఆ స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు టోపీ శంకర్, పిట్ల నాగేష్, హరి ప్రసాద్, మోహన్ సింగ్ గోడి సత్యనారాయణ, వీరయ్య ,రామారావు,మన్మోహన్ సింగ్ ఠాకూర్, రామకృష్ణ ,రంగయ్య,పెద్ది అనిల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుభాష్,శివాజీ నగర్ నాయకులు,మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ భాగ్య ,శివాజీ నగర్ బస్తీ వాసుల,డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులుతదితరులు పాల్గొన్నారు.



## టిల్లు పాత్ర మన అందరి జీవితాల్లో ఒక భాగమైంది :జూనియర్ ఎన్టీఆర్

2022లో విడుదలై ఘన విజయం సాధించిన 'డీజే టిల్లు' చిత్రానికి సీక్వెల్ గా రూపొందిన చిత్రం 'టిల్లు స్క్వేర్'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి మల్లిక్ రామ్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. భారీ అంచనాలతో మార్చి 29వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'టిల్లు స్క్వేర్' సినిమా.. థియేటర్లలో నవ్వులు పూయిస్తూ కేవలం తొమ్మిది రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి రూ.150 కోట్ల దిశగా దూసుకుపోతోంది. ఈ క్రమంలో చిత్ర బృందం సోమవారం సాయంత్రం విజయోత్సవ సభ నిర్వహించింది. హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ఎంతో వైభవంగా జరిగిన ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, ప్రముఖ నిర్మాత చినబాబు (ఎస్. రాధాకృష్ణ), మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తో పాటు పలువు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. మిమ్మల్ని (అభిమానులను) చూసి, మాట్లాడి చాలా రోజులైంది. ఇక్కడికి విచ్చేసిన అభిమాన సోదరులకు, పాత్రికేయ మిత్రులకు నా నమస్కారాలు. సిద్ధు నటించిన చాలా సినిమా చూశాను. కానీ అతనిని ఎప్పుడూ వ్యక్తిగతంగా కలవలేదు. పాండమిక్ తర్వాతే మొదటిసారి సిద్ధుని కలవడం జరిగింది. సినిమా అంటే పిచ్చి ఉండే టెక్నీషియన్లు పరిశ్రమలో చాలా తక్కువ మంది ఉంటారు. వారిలో సిద్ధు మొదటి వరుసలో ఉంటాడు. తనకి సినిమా తప్ప వేరే ఏమీ తెలీదు. డీజే టిల్లు అనే పాత్రని చూసి అతను నిజ జీవితంలో కూడా అలాగే ఉంటాడని మీకు అనుకోవచ్చు. కానీ సిద్ధు అలా కాదు. ఎంతసేపూ తన సినిమా, తను చేస్తున్న పాత్ర, తను రాస్తున్న కథ, ఈ కథకి నేను న్యాయం చేస్తున్నానా లేదా అనే తపన ఉంటుంది. చాలా తక్కువమంది ఆర్టిస్ట్‌లు, టెక్నీషియన్స్ లో ఈ తపనను చూస్తాం మనం. డీజే టిల్లుతో సిద్ధు కేవలం విజయాన్ని అందుకోవడమే కాకుండా.. మన జీవితంలో కలకాలం మిగిలిపోయే ఒక పాత్రను ఇచ్చాడు. చాలాసార్లు అనుకునేవాడిని. చిన్నప్పుడు కార్టూన్స్ బాగా చూసేవాడిని. ఇలాంటి క్యారెక్టర్స్ సినిమాల ద్వారా మన లైఫ్ లో మిగిలిపోతే బాగుంటుందని కోరుకునే వాడిని. ఈరోజు టిల్లు.. మన ఇంట్లో, మన చుట్టూ తిరిగే మనిషి అయిపోయాడు. హాట్సాఫ్ సిద్ధు జొన్నలగడ్డ.. మన ఇంట్లో ఉండిపోయి మన చుట్టూ తిరుగుతూ ఉండే ఒక క్యారెక్టర్ ని క్రియేట్ చేసినందుకు. ఒక బ్లాక్ బస్టర్ చిత్రానికి సీక్వెల్ రూపొందించడం అంత తేలికైన విషయం కాదు. సీక్వెల్ ని అద్భుతంగా తెరకెక్కించిన మల్లిక్ రామ్ గారికి హ్యాట్సాఫ్. అలాగే ఈ చిత్రానికి పని చేసిన అందరికీ కంగ్రాట్స్. కాసర్ల శ్యామ్ గారు రాసే పాటలంటే మాకు ఇష్టం. ఆయన రాసే పదాల నుంచి మట్టి వాసన వస్తుంది. అలాగే నేహా గారు, అనుపమ గారు అద్భుతంగా నటించారు. వారిద్దరూ లేకపోతే ఈరోజు ఈ చిత్రం ఇంత విజయం సాధించేది కాదు. ఇక్కడికి విచ్చేసిన అందరికీ నా ధన్యవాదాలు. వంశీ నిర్మాతగా ఇంకా ఇలాంటి అద్భుతమైన సినిమాలు ఎన్నో తీయాలని కోరుకుంటున్నాను. దేవర సినిమా విడుదల లేట్ అయినా మీరు అందరూ గర్వంగా కాలర్ ఎగరేసుకునేలా అందించడానికి ప్రయత్నిస్తాం. అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను." అన్నారు.

## ఉగాదికి 'కాజల్ కార్తిక' ఆహా లో స్ట్రీమింగ్

కాజల్ అగర్వాల్, రెజీనా కసాండ్రా ప్రధాన పాత్రల్లో జనని అయ్యర్, కలయరసన్, రైజా విల్సన్, పార్వతి తిరువోతు ఇతర పాత్రల్లో దీకే రైటర్ గా డైరెక్టర్ గా పదార్తి పద్మజ నిర్మాతగా వస్తున్న సినిమా కాజల్ కార్తిక. థ్రిల్లింగ్ హర్రర్ కాన్సెప్ట్ గా వస్తున్న ఈ సినిమా లో కాజల్ హారర్ క్యారెక్టర్ లో నటించడం విశేషం. విగ్నేష్ వాసు డి ఓ పి వర్క్ మరియు ప్రసాద్. ఎస్. ఎన్. మ్యూజిక్ ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ సినిమా ఏప్రిల్ 9న ఆహా ప్లాట్ ఫామ్ వేదికగా రిలీజ్ అవుతోంది. కామెడీ, హర్రర్ ఎంజాయ్ చేసే వాళ్ళకి ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుంది. కామెడీ, హర్రర్ లవర్స్ ఏప్రిల్ 9న ఆహా లో ఈ సినిమా చూసేయండి. ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్ గా గ్రిప్పింగ్ గా అనిపించింది. 5 వేర్వేరు కథలతో కాజల్ కి రెజీనాకి సంబంధం ఏంటి? ఊరు వాళ్ళందరూ కాజల్ని కొట్టడానికి గల కారణం ఏమై ఉంటుంది? కామెడీ ఉంటునే హర్రర్ ఇంపాక్ట్ ని చాలా బాగా క్రియేట్ చేశారు. ట్రైలర్ చూస్తే సినిమా పైన అంచనాలు పెరుగుతాయి. ఈ మధ్యకాలంలో ఒక మంచి కామెడీ హర్రర్ ఫిలిం కోసం ఎదురుచూసే వాళ్ళకి ఏప్రిల్ 9న 'కాజల్ కార్తీక' హనుమాన్ మీడియా ద్వారా ఆహా లో స్ట్రీమింగ్ అవుతుంది





## పూనకాలు తెప్పిస్తోన్న పుష్ప 2 ద రూల్ టీజర్

ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రం 'పుష్ప:2 ది రూల్'. 'పుష్ప ది రైజ్'తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరి కలయికలో రాబోతున్న పుష్ప2 ది రూల్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆకాశమే హద్దుగా అంచనాలు వున్నాయి. ఏప్రిల్ 8, ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. ఈ టీజర్ అందరికీ పూనకాలు తెప్పిస్తోంది. ఈ టీజర్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గంగమ్మ జాతర గెటప్‌లో వీర మాస్ అవతార్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకు ముందు టాలీవుడ్‌లో ఏ హీరో కనిపించని విధంగా ఊర మాస్ అవతార్‌లో కనిపించి.. సినిమాపై అమాంతం అంచనాలను పెంచేశారు. గంగమ్మ జాతరలో వచ్చే సన్నివేశంతో టీజర్ కట్ చేసిన విధానం.. అందరినీ మెస్మరైజ్ చేస్తోంది. అల్లు అర్జున్ ఇందులో చీరకట్టి.. కాలు వెనక్కి మడిచి పైట కొంగుని అందుకున్న తీరు చూస్తుంటే.. 'పుష్ప2: ద రూల్' నీయవ్వ అస్సలు తగ్గేదేలే అన్నట్లుగా ఉండబోతుందనే హింట్‌ని ఇచ్చేస్తోంది. ఇందులో అల్లు అర్జున్ లుక్, యాటిట్యూడ్, దేవిశ్రీ ప్రసాద్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్.. ప్రపంచ సినీ ప్రేక్షకులంతా మరోసారి పుష్పరాజ్ గురించి మాట్లాడుకునేలా చేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ పార్ట్ 2లో అల్లు అర్జున్ విశ్వరూపం చూడబోతున్నారనేది ఈ టీజర్‌తో మరోసారి సుస్పష్టమైంది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'ఒనిరోస్ ఫిల్మ్ అవార్డ్స్ ' లో 11 అవార్డ్స్ 'హాయ్ నాన్న'

అంతర్జాతీయంగా "హాయ్ డాడ్" పేరుతో విడుదలైన మా చిత్రం "హాయ్ నాన్న" ప్రతిష్ఠాత్మకమైన ఒనిరోస్ ఫిల్మ్ అవార్డ్స్ , మార్చి ఎడిషన్, న్యూయార్క్‌లో వివిధ విభాగాల్లో 11 అవార్‌డ్‌లను కైవసం చేసుకున్నట్లు అనౌన్స్ చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ విశేషమైన విజయం మా తారాగణం, టీం అసాధారణ ప్రతిభను సెలబ్రేట్ చేయడమే కాకుండా ప్రపంచ వేదికపై మా స్టోరీ టెల్లింగ్, యూనివర్సల్ అప్పీల్ ప్రభావాన్ని కూడా చాటుతోంది. ప్రతిభావంతుడైన నూతన దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వం వహించిన "హాయ్ నాన్న"లో అద్భుతమైన ట్యాలెంట్ ఉన్న నేచురల్ స్టార్ నానితో పాటు వెర్సటైల్ మృణాల్ ఠాకూర్, బేబీ కియారా ఇద్దరూ తమ అత్యుత్తమ నటనకు ప్రశంసలు అందుకున్నారు.

ఒనిరోస్ ఫిల్మ్ అవార్‌డ్స్‌లో "హాయ్ నాన్న"కి లభించిన ప్రశంసలు చిత్ర యూనిట్ నైపుణ్యానికి నిదర్శనం:

1. ఉత్తమ డ్రామా చిత్రం
2. ఉత్తమ నటుడు
3. ఉత్తమ నటి
4. ఉత్తమ నటన ద్వయం
5. ఉత్తమ బాల నటి
6. ఉత్తమ దర్శకుడు
7. ఉత్తమ స్క్రీన్ ప్లే
8. ఉత్తమ నూతన దర్శకుడు
9. ఉత్తమ సినిమాటోగ్రఫీ
10. ఉత్తమ సౌండ్‌ట్రాక్
11. ఉత్తమ ఎడిటింగ్

దర్శకుడు శౌర్యువ్ తన ఆనందాన్ని పంచుకుంటూ.."ఒనిరోస్ ఫిల్మ్ అవార్డ్స్ నుండి ఇంత ప్రతిష్ఠాత్మకమైన గుర్తింపు పొందడం గొప్ప అనుభవం. ఇది "హాయ్ నాన్న" ప్రతి అంశంలో చూపించిన కృషి, అంకితభావాన్ని ధృవీకరిస్తుంది. ఒనిరోస్ ఫిల్మ్ అవార్‌డ్స్‌కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మొత్తం తారాగణం, సిబ్బందికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను." అన్నారు. "హాయ్ నాన్న" భారతీయ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడ మే కాకుండా అంతర్జాతీయ వేదికపై విమర్శకుల ప్రశంసలు కూడా పొందింది.




## మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విష్ణు మంచు



మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (MAA) జనరల్ బాడీ మీటింగ్ ఆదివారం జరిగింది. ఈ మీటింగ్‌లో అనేక విషయాలు చర్చల్లోకి వచ్చాయి. 'మా' బిల్డింగ్ ప్రాజెక్ట్ పూర్తయ్యే వరకు ప్రస్తుత నాయకత్వం, గౌరవనీయులైన ప్రెసిడెంట్ విష్ణు మంచు మార్గదర్శకత్వంలోనే కొనసాగుతుందని ఏకగ్రీవంగా తీర్మానించారు. సుమారు 400 మంది గౌరవనీయ సభ్యులు హాజరైన ఈ సమావేశంలో మేలో జరగబోయే ఎన్నికలు, జూలైలో జరగనున్న నిధుల సేకరణ కార్యక్రమం, 'మా' భవన నిర్మాణంలో కొనసాగుతున్న వివిధ ముఖ్యమైన విషయాలను ప్రస్తావించారు. 'మా' భవనం విజయవంతంగా పూర్తయ్యే వరకు అధ్యక్షుడు విష్ణు మంచు నేతృత్వంలోని ప్రస్తుత కమిటీ పదవీకాలాన్ని పొడిగించాలనే ప్రతిపాదన ముందుకు వచ్చింది. ఈ ప్రతిపాదనకు ప్రస్తుత సభ్యులందరి నుంచి ఏకగ్రీవ మద్దతు లభించింది. ఇది ప్రస్తుత నాయకత్వంపై అచంచలమైన విశ్వాసాన్ని సూచిస్తుంది. తమపై ఇంతటి విశ్వాసాన్ని ఉంచిన సభ్యులందరికీ విష్ణు మంచు కృతజ్ఞతలు తెలిపారు. మా అధ్యక్షుడు విష్ణు మంచు తన ప్యానెల్ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. తనకు, తన ప్యానెల్‌కు అప్పగించిన బాధ్యతను విష్ణు మంచు గుర్తించి 'మా'సభ్యులందరి అభివృద్ధి, సంక్షేమం కోసం పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు. . ప్రెసిడెంట్ విష్ణు మంచు నేతృత్వంలోని నాయకత్వాన్ని కొనసాగించాలనే నిర్ణయం అసోసియేషన్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని, ఈ కీలక దశలో స్థిరత్వం, పురోగతిని సాధించడం కోసం సమిష్టి నిబద్ధతను చాటి చెబుతుంది



## డియర్' కంటెంట్ చాలా రియలిస్టిక్ గా వుంది : హీరో సందీప్ కిషన్

జివి ప్రకాష్‌కుమార్, ఐశ్వర్య రాజేష్ నటించిన ఫ్యామిలీ కామెడీ డ్రామా 'డియర్'. ఈ చిత్రానికి ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహించారు. నట్మెగ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, జి పృథ్వీరాజ్ నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని ఆంధ్రా ప్రాంతంలో విడుదల చేయనుండగా, ఏషియన్ సినిమాస్ తెలంగాణలో విడుదల చేయనుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం తమిళంలో ఏప్రిల్ 11న, తెలుగులో ఏప్రిల్ 12న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. హీరో సందీప్ కిషన్, నిర్మాత నాగ వంశీ, దర్శకులు వెంకీ అట్లూరి, నందిని రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరైన ఈ వేడుకు చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. వరుణ్, అభిషేక్, జాన్వి వీరంతా చాలా పద్దతైన నిర్మాతలు. దర్శకుడు ఆనంద్ తెలుగులో ఇంత చక్కగా మాట్లాడటం అభినందనీయం. జీవి నాకు మంచి స్నేహితుడు. కలిసి 'కెప్టెన్ మిల్లర్' చేశాం. చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. 'డియర్' లో తనది చాలా రియలిస్టిక్ యాక్టింగ్. ఆయనకి నిజంగానే నిద్ర వుండదు. నటుడిగా, మ్యూజిక్ డైరెక్టర్ నాన్ స్టాప్ గా పని చేస్తుంటారు. ఇందులో ఐశ్వర్య గారి నటన కూడా చాలా సహజంగా వుంది. ఐశ్వర్య చాలా భిన్నమైన కథలు ఎంచుకుంటారు. తనలో చాలా ప్రతిభ వుంది. 'డియర్' టీం అందరికీ ఆల్ ది బెస్ట్. కంటెంట్, ట్రైలర్ అందరూ రిలేట్ చేసుకునేలా వున్నాయి. సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఏప్రిల్ 12న తప్పకుండా సినిమాని థియేటర్స్ లో చూడండి' అని కోరారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ.. జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య, వరుణ్ 'డియర్' టీం అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు. ఈ సినిమా చాలా కష్టపడి ఇష్టంతో చేశాం. అందరూ తప్పకుండా సినిమా చూడాలి' అని కోరారు.

## పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకున్న RK పురంలో



పవన్ దీపిక ఆర్ట్స్ పతాకంపై రవికిరణ్, త్రిషల, రక్ష హీరోహీరయిన్లుగా శ్రీకర్ ప్రసాద్ కట్టా దర్శకత్వంలో నిర్మాత రవి కిరణ్ గుబ్బల నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ "'RK పురంలో'". ఈ చిత్రం ఇటీవల పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకొంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు శ్రీకర్ ప్రసాద్ కట్టా మాట్లాడుతూ" నేటి యువత డ్రగ్స్ బారిన పడి ఎటువంటి వ్యసనాలకు లోనవుతున్నారు, వారి వల్ల సమాజంలో ఎటువంటి ప్రతికుల పరిస్థితులు మహిళలు ఎదుర్కుంటున్నారు అనేది ఈ చిత్ర కథాంశం. హీరో రవి కిరణ్ కొత్తవాడైన చాలా చక్కగా నటించాడు. రాజ్ కిరణ్ అందించిన సంగీతం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ. అన్ని హంగులతో ఈ సినిమాను మే నెలలో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. చిత్ర నిర్మాత గుబ్బల రవి కిరణ్ మాట్లాడుతూ "సమాజానికి ఉపయోగ పడే మంచి పవర్ ఫుల్ హీరో క్యారెక్టర్ చేస్తున్నాను మా చిత్రంలో యూత్ కావలసిన అన్ని కమర్షియల్ అంశాలు ఉంటాయి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ కార్యక్రమాలు త్వరలో పూర్తి చేసుకుని సినిమాను మే లో విడుదల చేయాలనుకుంటున్నాం, అని అన్నారు.

## గీతాంజలి మళ్ళీ వచ్చింది నా 50వ సినిమా కావటం హ్యాపీ



అందాల నటి అంజలి 'గీతాంజలి' ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం "గీతాంజలి మళ్లీ వచ్చింది" చిత్రం మీద అందరి దృష్టి పడింది. ఈ చిత్రాన్ని శివ తుర్లపాటి దర్శతక్వంలో MVV సినిమాస్‌తో కలిసి కోన ఫిల్మ్స్ కార్పొరేషన్‌పై కోన వెంకట్ నిర్మించారు. అంజలికి ఇది 50వ చిత్రం.దీంతో ఈ చిత్రం ఆమెకు ప్రత్యేకంగా మారింది. హారర్ కామెడీ జోనర్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందిన 'గీతాంజలి మళ్లీ వచ్చింది' చిత్రాన్ని ఏప్రిల్ 11న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా అంజలి మీడియాతో మాట్లాడుతూ .... అదేంటో అన్ని G అనే అక్షరంతో స్టార్ట్ అయిన సినిమాలే చేస్తున్నారు. అందులో ముందుగా 'గీతాంజలి మళ్ళీవచ్చింది' రిలీజ్ అవుతుంది. అలాగే గేమ్ ఛేంజర్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలు రాబోతున్నాయి. అయితే మూడు సినిమాలు జోనర్స్ పరంగా డిఫరెంట్ గా ఉంటాయి. గేమ్ ఛేంజర్ సినిమాను అన్నింటి కంటే ముందే స్టార్ట్ చేశాం. కానీ ఆలస్యమైంది. గీతాంజలి మళ్ళీవచ్చింది సినిమాను గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా కంటే ఆలస్యంగా స్టార్ట్ చేసినప్పటికీ ఇదే ముందుగా రిలీజ్ అవుతుంది. మూడు సినిమాల్లో నా పాత్రలు వేటికవే భిన్నంగా ఉంటాయి. 'గీతాంజలి మళ్ళీ వచ్చింది'..ఇదొక సీక్వెల్ కాబట్టి పాత క్యారెక్టర్స్ ను మార్చలేం. కాబట్టి కొత్త క్యారెక్టర్స్ ను స్టోరీలోకి తీసుకొచ్చాం. అలీగారు, సునీల్ గారు, సత్య.. పార్ట్ 1 ఎక్కడ ముగిసిందో సీక్వెల్ అక్కడ నుంచి మొదలవుతుంది. పార్ట్ వన్ చూడని వాళ్లకు కూడా సీక్వెల్ అర్థమవుతుంది. గీతాంజలి సినిమాను తెరకెక్కించింది డెబ్యూ డైరెక్టర్. అలాగే ఇప్పుడు సీక్వెల్ ను కూడా తెరకెక్కిస్తుంది డెబ్యూ డైరెక్టర్. గీతాంజలి మళ్ళీ వచ్చింది సినిమా విషయానికి వస్తే డైరెక్టర్ శివ తుర్లపాటిగారు కొరియోగ్రాఫర్ కాబట్టి ఆయనకు షాట్ డివిజన్ మీద అవగాహన ఉంది. కాబట్టి డైరెక్షన్ చేయటం కష్టం కాదు. అయితే ఛాలెంజింగ్ సీక్వెల్ కాబట్టి ఆయన తన 100 పర్సెంట్ ఇచ్చారని నమ్ముతున్నాను. గీతాంజలి మళ్ళీవచ్చింది నా 50వ సినిమా కావటం హ్యాపీగా ఉంది. దీన్ని అందరూ గుర్తు చేస్తుంటే ఓ బాధ్యతగా అనిపిస్తుంది. 50 సినిమాలు చేసేశానా అనిపిస్తుంది. ఈ జర్నీని ఎంజాయ్ చేస్తున్నాను.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.